epaper. aksharakalam. com


# అక్షరకలం


తెలుగు దినపత్రిక

aksharakalam@gmail.com

సంపుటి : 19 సంచిక : 62 | 14-05-2026 గురువారం | ఎడిటర్ : పిట్టల రామకృష్ణ | నల్లగొండ | Published from Nalgonda, circulated throughout Telangana state | పేజీలు : 12 వెల : రూ.1.00



## చమురు సంక్షోభంతో పొదుపు మంత్రం

**కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని**

**అదేబాటలో హోంమంత్రి అమిత్ షా**

**పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట**

పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా గత కొంతకాలంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడ్డ అనేక దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయులు కూడా వృథా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చర్యలను చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు.

2




## పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

**పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం**

**ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు**

పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచక తప్పదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చున్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎఓఈ) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు.

2



## ములాయం చిన్నకొడుకు ప్రతీక్ హఠాన్మరణం

**ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మరణించినట్లు వెల్లడి**

**ప్రతీక్ మృతికి అఖిలేశ్, సిఎం యోగి సంతాపం**

2

సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ (38) హఠాన్మరణం చెం దారు. ప్రతీక్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను లక్నో ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన చనిపోయినట్లు ధ్రువీకరించారు.



# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

- తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు
- విశ్వాస పరీక్షను బహిష్కరించిన డిఎంకె
- అన్నాడిఎంకె చీలిక వర్గం
- టివికెకు అనుకూల ఓటు
- ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్

2 లో..



**తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు.**

ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు.

## పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

- వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు
- ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్
- ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని



2



కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

## విపక్షనేతల అంటే లెక్కలేదా ?

**మోడీ తీరుపై మండిపడ్డ విహెచ్**

హైదరాబాద్,



మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు విమర్శలు గుప్పించారు. ప్రజాస్వామ్యం అంటే లెక్కలేకుండా పోయిందన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేత అభిప్రాయం తీసుకోకపోవడంతో రాహుల్ గాంధీ లేఖ రాసినట్లు చెప్పారు. ప్రధానికి రాహుల్ లేఖ రాయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. మోదీకి అనుకూలంగా ఉన్న వాళ్లను సీబీఐ డైరెక్టర్‌గా నియమిస్తారా అని వీహెచ్ ప్రశ్నించారు.

## హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

**ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్**

**సిఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా ఖోస్రోషాహి వెల్లడి**

2



## క్రైమ్‌లో తెలంగాణ రైజింగ్

**వెల్‌డన్ రాహుల్ గాంధీ అంటూ..కెటిఆర్ ట్వీట్**

హైదరాబాద్,



తెలంగాణలో ఆడబిడ్డలపై నేరాలు పెరగడం పట్ల బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. అత్యధిక కేసులు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం.. మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానానికి చేరిందని ఆరోపించారు. తెలంగాణ మహిళలపై నేరాల రేటులో దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిచిందని, సైబర్ నేరాలు కూడా భారీగానే పెరిగాయని విమర్శించారు. ఈ మేరకు ట్విట్టర్ ద్వారా కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ముఖ్యమంత్రుల్లో అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న సీఎం రేవంత్ రెడ్డి అని అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ ఇచ్చిన నివేదికను ఈ సందర్భంగా కేటీఆర్ ప్రస్తావించారు. 'దేశంలోనే ఏ ముఖ్యమంత్రికి లేనంతగా సీఎం/హోంమంత్రి రేవంత్ రెడ్డిపై అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్నాయి. ఆయన నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ మహిళలపై నేరాల్లో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన విజయ్

## తమిళనాడు అసెంబ్లీలో 144 మంది మద్దతు

**విశ్వాస పరీక్షను బహిష్కరించిన డిఎంకె**

**అన్నాడిఎంకె చీలిక వర్గం టివికెకు అనుకూల ఓటు**

**ప్రజల విశ్వాసాన్ని కాపాడుకుంటామన్న సిఎం విజయ్**

చెన్నై, అక్షరకలం ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. బుధవారం జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎంఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరఫున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. తమ ప్రభుత్వ ఏర్పాటుకు మద్దతిచ్చిన పార్టీలకు మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు. మా ప్రభుత్వం ఐదేళ్ల పాటు ఉంటుంది. లౌకిక విధానాన్ని అవలంబిస్తూ పాలన సాగిస్తాం. గత ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తాం. మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టిసారిస్తాం. అందరికీ సామాజిక న్యాయాన్ని అందించే బాధ్యత మాది‘ అని విజయ్ పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఓఎస్‌డీ నియామకంపై వచ్చిన విమర్శలపై స్పందిస్తూ.. దాన్ని పునఃసమీక్షిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రికి ప్రత్యేక విధుల అధికారి గా రిక్కి రాధన్ పండిట్ వెట్రివేల్‌ను నియమించడంపై పలు పార్టీల నుంచి వ్యతిరేకత ఎదురైంది. అంతకుముందు చర్చ సందర్భంగా శాసనసభలో ఒకింత గందరగోళం నెలకొంది. అన్నాడీఎంకే అధినేత, మాజీ సీఎం పళనిసామి మాట్లాడుతూ.. విజయ్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ ఎమ్మెల్యేలకు ఆయన డబ్బులు ఆఫర్ చేశారని ఆరోపించారు. బలపరీక్షకు ముందు తమ పార్టీ ఎమ్మెల్యేలను సీఎం కలవడం సమంజసం కాదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే పార్టీ ఐక్యంగానే ఉందని.. తమ ఎమ్మెల్యేలంతా విజయ్‌కు వ్యతిరేకంగా ఓటేస్తారని పళనిస్వామి తెలిపారు. అయితే, ఈ వ్యాఖ్యలను అన్నాడీఎంకే రెబల్ వర్గం ఎమ్మెల్యేలు ఖండించారు. తామంతా విజయ్‌కే మద్దతిస్తామని రెబల్ వర్గం నేత వేలుమణి స్పష్టంచేశారు. ఇక చర్చలో డీఎంకే ఎమ్మెల్యే ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ విజయ్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ‘ఈ రాష్ట్రానికి రియల్ ప్రభుత్వం కావాలి. రీల్ ప్రభుత్వం కాదు. టీవీకే ప్రభుత్వానికి మెజార్టీ లేదు. మా కూటమిలోని పార్టీలు ఇప్పుడు మద్దతివ్వడం వల్లే విజయ్ గట్టెక్కగలుగుతున్నారు. ప్రభుత్వ ఏర్పాటు కోసం ఎమ్మెల్యేల కొనుగోళ్లకు పాల్పడ్డారు. దీనివల్ల రాష్ట్ర ప్రతిష్ట దెబ్బతింటోంది‘ అని ఉదయనిధి విమర్శించారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు. అనంతరం బలపరీక్ష ఓటింగ్‌లో తాము పాల్గొనబోమంటూ సభ నుంచి డీఎంకే సభ్యులు వాకౌట్ చేశారు. 234 శాసనసభ స్థానాలున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే పార్టీ 108 స్థానాల్లో గెలుపొందింది. ఇందులో విజయ్ రెండుచోట్ల పోటీ చేశారు. డీఎంకే 59, అన్నాడీఎంకే 47 చోట్ల గెలుపొందింది. కాంగ్రెస్ 5, పీఎంకే 4, ఐయూఎంఎల్ 2, సీపీఐ 2, వీసీకే 2, సీపీఎం 2, భాజపా 1, డీఎండీకే 1, ఏఎంఎంకే 1 చోట విజయం సాధించాయి.



## పుదుచ్చేరి సిఎంగా రంగస్వామి ప్రమాణం

**వరుసగా ఐదోసారి సిఎంగా బాధ్యతలు**

**ప్రమాణ కార్యక్రమానికి నితిన్ నబీన్ హాజర్**

**ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని**

పుదుచ్చేరి, అక్షరకలం ప్రతినిధి

కేంద్ర పాలిత ప్రాంతం పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ఎన్.రంగస్వామి ప్రమాణ స్వీకారం చేశారు. లోక్ భవన్‌లో లెఫ్టినెంట్ గవర్నర్ కె. కైలాసనాథన్ ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు.



నమశ్శివాయం, మల్లాడి కృష్ణారావు కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. పుదుచ్చేరిలో ఐదోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి ఎన్.రంగస్వామి రికార్డు నెలకొల్పారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సహా పలువురు సీనియర్ బీజేపీ నాయకులు, మిత్రపక్షాల నేతలు, ఎన్నికైన ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకార కార్యక్రమం అనంతరం మీడియాతో రంగస్వామి మాట్లాడారు. ఎన్డీయే కూటమికి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిపై మరింతగా దృష్టి సారిస్తుందని, ప్రజా సంక్షేమం కోసం అవసరమైన అన్ని పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చారు. పుదుచ్చేరిని ప్రధాన అభివృద్ధి, పర్యాటక కేంద్రంగా మార్చనున్నట్లు కూడా ఆయన తెలిపారు. పుదుచ్చేరిని సింగపూర్‌లా అభివృద్ధి చేయబోతున్నట్లు సీఎం రంగస్వామి ప్రకటించారు. పుదుచ్చేరిలో ఎన్డీయే కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంపై ఎక్స్ వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ప్రమాణ స్వీకారం చేసిన ముఖ్యమంత్రి, మంత్రులకు శుభాకాంక్షలు తెలుపుతూ పోస్టు పెట్టారు. ’పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన ఎన్.రంగస్వామికి అభినందనలు. అక్కడ అభివృద్ధి ప్రస్థానాన్ని బలోపేతం చేసిన అనుభవజ్ఞుడైన, సమర్థవంతమైన పరిపాలకుడిగా ఆయన తనదైన ముద్ర వేశారు. కొత్త మంత్రులు పురోగతికి దోహదపడతారని, అక్కడి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తారని విశ్వాసం వ్యక్తం చేస్తున్నాను’ అని మోదీ పోస్టు చేశారు. 30 స్థానాలున్న పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి మెజారిటీ సీట్లు గెలుచుకుంది. ఈ కూటమిలో సీఎం రంగస్వామికి చెందిన ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ 12 స్థానాలు గెలుచుకోగా, బీజేపీ 4 స్థానాలను కైవసం చేసుకుంది. ఏఐఏడీఎంకే, ఎల్జేకే చెరో స్థానాన్ని దక్కించుకున్నాయి. మరోవైపు ప్రతిపక్షాలైన డీఎంకే 5 స్థానాలు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. ఇక, విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం రెండు స్థానాలతో ఖాతా తెరిచింది.

## హైదరాబాద్‌లో ఊబర్ ఎక్సలెన్స్ సెంటర్

**ఫ్యూచర్ సిటీలో ఊబర్ కార్పోరేట్ ఆఫీస్**

**సిఎం రేవంత్‌రెడ్డితో భేటీలో సిఇవో దారా ఖోస్రోషాహి వెల్లడి**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

హైదరాబాద్‌లో ఉబర్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను విస్తరిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డికి ఉబర్ సీఈవో తెలిపారు. అమెరికా వెలుపల ఏర్పాటు చేసిన ఈ మొదటి సెంటర్‌లో 600 మంది ఇంజనీర్లు పనిచేస్తున్నారని సీఈవో వివరించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ఉబర్ కార్పొరేట్ ఆఫీస్ నిర్మాణానికి ఆసక్తి చూపించారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో జూబ్లీహిల్స్ నివాసంలో ఉబర్ సంస్థ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ దారా ఖోస్రోషాహి బుధవారం సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఉబర్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ మధు కన్నన్, ఉబర్ ఇండియా, సౌత్ ఆసియా ప్రెసిడెంట్ ప్రభ్‌జీత్ సింగ్, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ప్రవీణ్ నిప్పల్లి నాగ, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి పాల్గొన్నారు. ఉబర్ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ముందుకు సాగుతామని సీఈవో ఖోస్రోషాహి స్పష్టం చేశారు. పార్కింగ్ వ్యాపారంలోకి వచ్చే అంశాన్ని పరిశీలించాలని ఉబర్ సీఈవోకి సూచించారు ముఖ్యమంత్రి. దేశంలోని ప్రముఖ నగరాల్లో పార్కింగ్ సమస్యను ఉబర్ ప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చారు సీఎం. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మల్టీ లెవల్ పార్కింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించారు. సీఎం సూచనపైన సమగ్ర అధ్యయనం చేస్తామని ఉబర్ ప్రతినిధులు తెలిపారు. వ్యాపార విస్తరణకు అన్నివిధాలుగా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని ఉబర్ ప్రతినిధులకు సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.

## చమురు సంక్షోభంతో పొదుపు మంత్రం

**కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను తగ్గించిన ప్రధాని**

**అదేబాటలో హోంమంత్రి అమిత్ షా**

**పలు రాష్ట్రాల సిఎంలు కూడా పొదుపుబాట**

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా గత కొంతకాలంగా ముడి చమురు ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. చమురు దిగుమతులపై ఆధారపడ్డ అనేక దేశాల్లో సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో భారతీయులు కూడా వృథా ఖర్చులు తగ్గించుకుని పొదుపు చర్యలను చేపట్టాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ప్రధాని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. ఇంధన వినియోగాన్ని తగ్గించేందుకు ప్రధాని తన కాన్వాయ్‌లో కార్ల సంఖ్యను సగానికి తగ్గించాలని ఆదేశించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. అంతేకాకుండా, విద్యుత్ కార్ల వినియోగాన్ని పెంచాలని కూడా ప్రధాని సూచించినట్టు తెలుస్తోంది. మీడియా కథనాల ప్రకారం, కాన్వాయ్‌లోని కార్ల సంఖ్యను 50 శాతం మేర తగ్గించాలని ప్రధాని భద్రత దళం స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూప్‌కు (ఎస్‌పీజీ) ఆదేశాలు అందాయి. భద్రతా ప్రొటోకాల్ పాటిస్తూనే పొదుపు చర్యలు చేపట్టాలని ఎస్‌పీజీకి సూచనలు వెళ్లినట్టు సమాచారం. ఈ దిశగా ఎస్‌పీజీ కార్యాచరణ మొదలెట్టినట్టు కూడా తెలుస్తోంది. తన కాన్వాయ్‌లో విద్యుత్ కార్ల సంఖ్యను పెంచేందుకు కూడా చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీ సూచించినట్టు తెలుస్తోంది. ఇందుకోసం ప్రస్తుతం అందుబాటులో ఉన్న కార్లనే వినియోగించాలని, కొత్తవి కొనవద్దని కూడా ప్రధాని స్పష్టం చేసినట్టు సమాచారం. ఇకపోతే హోంమంత్రి అమిత్ షా కూడా తన కాన్వాయ్‌లో వాహనాలను తగ్గించుకున్నట్లు వెల్లడించారు. ఇప్పుడున్న కాన్వాయ్‌లో దాదాపు సగం వరకు తగ్గించారని సమాచారం. ఇతర ప్రభుత్వ శాఖలు కూడా ఈ తరహా పొదుపు చర్యలకు సమాయత్తం అవుతున్నట్టు తెలుస్తోంది. ఇంధన పొదుపు కోసం ఏయే చర్యలు తీసుకోవాలనే దానిపై పలు శాఖలు సమీక్షలు జరుపుతున్నాయి. ఇక మధ్యప్రదేశ్, రాజస్థాన్ సీఎంల కాన్వాయ్ కుదింపునకు కూడా సన్నాహాలు జరుగుతున్నట్టు సమాచారం.

## పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యం

**పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదల అనివార్యం**

**ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు**

న్యూఢిల్లీ, అక్షరకలం ప్రతినిధి

పశ్చిమాసియా ఉద్రిక్తతల ఫలితంగా చమురు ధరలు పెంచక తప్పదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గవర్నర్ సంజయ్ మల్హోత్రా కీలక వ్యాఖ్యలు చేశారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు ఇలానే కొనసాగితే భారత్‌లో పెట్రోల్, డీజిల్ ధరల పెంపు తప్పకపోవచ్చన్నారు. స్విట్జర్లాండ్‌లో స్విస్ నేషనల్ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ (ఎఓఈ) నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ఈ మేరకు ఆయన మాట్లాడారు. ఇరాన్ యుద్ధం కారణంగా ముడి చమురు సరఫరాకు ఆటంకం కలిగితే, ప్రభుత్వం ఆ భారాన్ని వినియోగదారుల పైకి బదిలీ చేసే అవకాశం ఉందని గవర్నర్ అన్నారు. ఇప్పటికే ప్రభుత్వం ఎక్సైజ్ సుంకాలను తగ్గించిందని, చమురు కంపెనీలు నష్టాలను భరిస్తూ ధరలను నియంత్రిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. అయితే ఇది ఎంతకాలం సాధ్యమవుతుందనేది ప్రశ్నార్థకంగా మారిందని పేర్కొన్నారు. చమురు ధరలు పెరిగితే అది దేశ ఆర్థిక వ్యవస్థపై, ముఖ్యంగా వస్తువుల రవాణా ఖర్చులపై ప్రభావం చూపి ద్రవ్యోల్బణానికి దారితీస్తుంది. పెట్రోల్, డీజిల్ వాడకాన్ని తగ్గించాలని, వీలైనంత వరకు ప్రజా రవాణాను ఉపయోగించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ దేశ ప్రజలను కోరారు. బంగారం కొనుగోళ్లను ఏడాది పాటు వాయిదా వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే బంగారంపై కస్టమ్స్ సుంకాన్ని 6 నుంచి 15 శాతానికి కేంద్రం పెంచింది. దీంతో బంగారం ధరలకు రెక్కలొచ్చాయి. గత కొంతకాలంగా చమురు ధరలూ పెంచుతారన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో గవర్నర్ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## ములాయం చిన్నకొడుకు ప్రతీక్ హఠాన్మరణం

**ఆస్పత్రికి తీసుకెళ్లే లోగానే మరణించినట్లు వెల్లడి**

**ప్రతీక్ మృతికి అఖిలేశ్, సిఎం యోగి సంతాపం**

లక్నో,

సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకుడు, దివంగత ములాయం సింగ్ యాదవ్ చిన్న కుమారుడు ప్రతీక్ యాదవ్ (38) హఠాన్మరణం చెందారు. బుధవారం ఉదయం 6:15 గంటల సమయంలో ప్రతీక్ యాదవ్ తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను లక్నో ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ప్రతీక్ యాదవ్ మరణానికి గల కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ప్రాథమిక పరిశీలనలో ఆయన శరీరంపై ఎటువంటి గాయాల గుర్తులు కనిపించలేదని వైద్యులు పేర్కొన్నారు. మరణానికి గల కారణాన్ని నిర్ధారించడానికి కింగ్ జార్జ్ మెడికల్ యూనివర్సిటీ వైద్యుల బృందం మృతదేహానికి పోస్ట్‌మార్టం నిర్వహించనుంది. ప్రతీక్ యాదవ్.. మూలాయం సింగ్ యాదవ్ రెండో భార్య కుమారుడు, బీజేపీ నాయకురాలు అపర్ణా యాదవ్ భర్త. రాజకీయ కుటుంబంలో జన్మించినప్పటికీ, ప్రతీక్ యాదవ్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటూ రియల్ ఎస్టేట్, ఫిట్‌నెస్ రంగాల్లో తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆయన అకాల మరణం ములాయం సింగ్ యాదవ్ కుటుంబంలో, రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది. ప్రతీక్ కొంతకాలంగా ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతున్నారు. దీనికి చికిత్స కూడా తీసుకుంటున్నారు. ఈరోజు ఉదయం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో కుటుంబసభ్యులు వెంటనే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. ఉత్తర్‌ప్రదేశ్ రాజకీయాల్లో యాదవ్ కుటుంబం కీలకంగా ఉన్నప్పటికీ.. ఆయన మాత్రం దూరంగా ఉండేవారు. 2011లో ప్రతీక్–అపర్ణ వివాహం జరిగింది. అయితే ఇటీవల వీరిమధ్య విభేదాలు తలెత్తాయి. అపర్ణ వల్ల తమ కుటుంబసభ్యుల మధ్య అనుబంధాలు దెబ్బతిన్నాయంటూ భార్యపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. వ్యక్తిగత స్వార్థంతో తమ కుటుంబాన్ని ఆమె ధ్వంసం చేశారంటూ జనవరిలో ఆయన చేసిన పోస్టు చర్చనీయాంశమైంది. ఈ బంధాన్ని వీలైనంత త్వరగా ముగించాలని అనుకుంటున్నట్లు, విడాకులు తీసుకుంటానని పేర్కొన్నారు. 2017లో లఖ్‌నవూ కంటోన్మెంట్ స్థానం నుంచి సమాజ్‌వాదీ తరఫున ఉత్తర్‌ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసిన అపర్ణ ఓడిపోయారు. 2022 యూపీ అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా తరఫున ప్రచారం చేసిన ఆమె.. ప్రస్తుతం ఆ రాష్ట్ర మహిళా కమిషన్ ఉపాధ్యక్షురాలిగా ఉన్నారు. తాజాగా ప్రతీక్‌ను చేర్పించిన ఆసుపత్రి వద్ద అపర్ణ కనిపించలేదు. ప్రతీక్ యాదవ్ ఈ రోజు మన మధ్య లేరు. చిన్న వయసు నుంచే ఆరోగ్యంపై ఎంతో శ్రద్ధ వహించేవాడు. స్వయంకృషితోనే జీవితంలో ఎదగాలని కోరుకునేవాడు. రెండు నెలల క్రితం కలిసినప్పుడు ఆరోగ్యం, వ్యాపార విస్తరణ గురించి మాట్లాడుకున్నాం అంటూ అఖిలేశ్ యాదవ్ విచారం వ్యక్తంచేశారు. యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, భాజపా, సమాజ్‌వాదీ పార్టీ నేతలు ప్రతీక్ మృతికి సంతాపం తెలియజేశారు.

## పొదుపు సూత్రాలు తెలంగాణకు... నిధులు మాత్రం ఆంధ్రాకా ..?

**ప్రధాని తీరుపై మండిపడ్డ కవిత**

**భగీరథ్ పారిపోకుండా లుకౌట్ నోటీసులు ఇవ్వాలని డిమాండ్**

హైదరాబాద్, అక్షరకలం ప్రతినిధి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.



ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆర్ఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. ÷ఎలగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆర్ఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు.

## ఎయిర్ ఇండియా సంచలన నిర్ణయం

**పలు అంతర్జాతీయ సర్వీసులు నిలిపివేత**

న్యూఢిల్లీ ఎయిర్ ఇండియా విమానయాన సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై పలు అంతర్జాతీయ విమాన సర్వీసులను తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. ఇంధన ధరల పెరుగుదల, గగనతల ఆంక్షల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు మొత్తం ఆరు ప్రధాన అంతర్జాతీయ మార్గాల్లో విమానాలను నిలిపివేస్తున్నట్లు ఓ ప్రకటన జారీ చేసింది. ఢిల్లీ–చికాగో, ముంబై–న్యూయార్క్, ఢిల్లీ–షాంఘై, చెన్నై–సింగపూర్, ముంబై–ఢాకా, ఢిల్లీ–మాలే రూట్లలో సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు పేర్కొంది. ఈ నిర్ణయం జూన్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో అమలులో ఉంటుందని తెలిపింది. నష్టాల దృష్ట్యా ఇప్పటికే కొన్ని మార్గాల్లో సర్వీసులను ఎయిర్ ఇండియా తగ్గించింది.

# వంతారా ఎంతో వింతేరా! ..


## వింతైన ఆ జంతు ప్రపంచం చూసొద్దాం రండి!


చిన్న పిల్లలకి సహజంగానే జంతువులంటే ఆకర్షణ ఉంటుంది. వాటితో చాలా తొందరగా బంధాన్ని ఏర్పరచుకోగలుగుతారు. వాళ్ల కథల్లోనూ కార్టూన్లలోనూ కూడా ఎప్పుడూ అవే ఉంటాయి. వాటికి ఎలాంటి కష్టమొచ్చినా అయ్యో అని బాధపడిపోతుంటారు.అయితే, అలాంటి ఓ పిల్లాడి అనుబంధమే నేడు 200 ఏనుగులు సహా 2000 దాకా జంతువులను కాపాడే ఓ వన్యప్రాణి సంరక్షణా కేంద్రం ఏర్పాటుకు కారణమైంది. కొన్ని వందల మంది డాక్టర్లు, నిపుణులు వాటి బాగోగులు చూసుకునే బాటయింది. రిలయన్స్ సంస్థల అధినేత ముకేశ్ అంబానీ కుమారుడు అనంత్ అంబానీనే ఆ పిల్లవాడు. ఇక, వింతైన ఆ జంతు ప్రపంచమే గుజరాత్ రాష్ట్రపు జామ్ నగరలో ఉన్న 'వంతారా జూ'!అనంత్ అంబానీకి పన్నెండేండ్ల వయసులో తల్లి నీతాతో కలిసి ఓ ఊరికి వెళుతున్నాడు. అందమైన చెట్లు, పరిగెడుతున్నాయా అనిపించే ఊళ్లూ చూస్తూ కూర్చున్నాడు అనంత్. అదే దారిలో ఓ ఏనుగు పిల్ల కనిపించిందతనికి. ఇంకేం, ఎగిరి గంతేసినంత పనిచేశాడు. కానీ పరిశీలించి చూస్తే పాపం అది ఎంతో ఇబ్బందిగా నడుస్తున్నది. మావటి వాడు దాన్ని ఎలాగోలా తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తున్నాడు.






అది చూసిన అనంత్ మనసు చలించిపోయింది. 'పాపం కదా అమ్మా%శొ% మనం పెంచుకుందామా దాన్ని' అని అడిగాడు. 'సరే నువ్వు జాగ్రత్తగా చూసుకుంటావా మరి'%శొ%అని అడిగింది తల్లి. 'అవునమ్మా%శొ% నేను దాన్ని బాగా చూసుకుంటాను%శొ%' అని చెప్పాడా పిల్లవాడు.అలా ఆ ఏనుగు పిల్ల అనంత్ దగ్గరికి చేరింది. 'దాన్ని తీసుకున్నప్పటికి కనీసం అది ఏం తింటుందో కూడా తెలీదు' అని చెబుతాడు అనంత్. 'మావటి వాడు ఏం చెబితే అదే పెట్టేవాళ్లం. దానికి ఏమైనా అయితే చికిత్స చేయించడానికి కూడా పెద్దగా నిపుణులు అందుబాటులో లేరు. అయితే ఇన్నాళ్లలో మేం చాలా నేర్చుకున్నాం. ఆ ఒక్క ఏనుగే కాదు, ఎన్నో ఆపదలో ఉన్న జంతువులు మా దగ్గర వచ్చి చేరాయి.మరెన్నో గాయాల పాలై, ప్రాణాపాయంలో ఉన్న జీవులు ఇక్కడ కోలుకుని ఆనందంగా ఆడుకుంటున్నాయి. వాటికోసం ఎంతో పరిశోధనలు చేసి వందల సంఖ్యలో నిపుణుల్ని నియమించాం. విభిన్న జాతుల జంతువులు ఇక్కడి అడవిలో చక్కగా తిరుగుతూ ఉండటం చూస్తే ఎవరికైనా ఆనందం కలుగుతుంది'%శొ% అని తన ఈ ముందడుగు గురించి చెబుతాడు అనంత్. ఇంతకీ వంతారా అంటే ఏమిటో చెప్పలేదు కదూ%శొ% స్టార్ ఆఫ్ ద ఫారెస్ట్%శొ% అడవి చుక్క అని అర్థం!వంతారాలో మొత్తం 43 విభిన్న జాతులకు చెందిన 2000 దాకా జంతువులు ఉన్నాయి. అందులో 200 ఏనుగులు ఉన్నాయి. మంచు చిరుతలు, తెల్ల పులులతో పాటు విభిన్న రకాల చిరుతలు, పులులు, సింహాలు ఇక్కడ తిరుగుతుంటాయి. అనేక రకాల పాములు, మొసళ్లు, జిరాఫీలు, జీబ్రాలు, హిప్పోలుభారత్ సహా ప్రపంచంలోని విభిన్నప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి చేరాయి. అంతేకాదు, అంతరించిపోతున్న జాతులుగా ఉన్న దేవాంగ పిల్లి, బట్టమేక పిట్ట, రాబందు, ఒకాపి, కారకల్ లాంటి జంతు, పక్షుజాతులెన్నో ఇక్కడ తమ ఉనికిని పెంపొందించుకునేందుకు ప్రయత్నం చేస్తున్నాయి. గుజరాత్ రాష్ట్రంలోని జామ్ నగర్‌లో మొత్తం 3000 ఎకరాల్లో ఉన్న దీనిలో ఈ జీవులన్నీ తమ కోసం కేటాయించిన విశాలమైన ప్రాంగణాల్లో సంచరిస్తుంటాయి.అడవుల నరికివేత వల్ల తమ స్థావరాలను కోల్పోవడం, వేట, స్మగ్లింగ్%శొ%లాంటి రకరకాల ప్రమాదాలకు గురయిన జంతువులే ఇవన్నీ. వేరువేరు ఆరోగ్య సమస్యలతో వచ్చే వాటిని ఇక్కడి నిపుణులైన వైద్యులు పరిశీలిస్తారు. ప్రపంచంలోనే అగ్రశ్రేణి వైద్యులు, జంతు సంరక్షణ నిపుణులతో పాటు న్యూట్రీషనిస్టులు, పాథాలజిస్టుల్లాంటి 500 మంది అంకిత భావం కలిగిన నిపుణుల బృందం వీటి జబ్బులు, గాయాలను నయం చేసేందుకు పనిచేస్తున్నది.క్రూర జంతువులా, సాధు జంతువులా, సరీసృపాలా అన్నదాన్ని బట్టి అన్ని జంతువులకూ స్వేచ్ఛగా సంచరించేందుకు సరిపడా స్థలాన్ని కేటాయిస్తారు. వీటి బాగోగులు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా చూసుకునేందుకు 2100 మంది దాకా ఉద్యోగులు ఉన్నారు. 75 యానిమల్ అంబులెన్సులు కూడా ఉన్నాయిక్కడ.వంతారాలో ప్రధాన ఆకర్షణ ఏనుగులే. ఇక్కడ ఉండే 200కు పైగా గజరాజుల సంరక్షణ కోసం 25000 చదరపు అడుగుల్లో ఆసుపత్రి కట్టారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్దది. భారీగా ఉండే ఈ జంతువులకు ఆర్థరైటిస్‌లాంటి ఎముకల సమస్యలు ఏర్పడుతుంటాయి. దానికి హైడ్రోథెరపీ అని చేస్తారు. కాళ్ల సమస్యలు, కీళ్ల నొప్పులు ఉండే ఏనుగులు ఇక్కడి హైడ్రోథెరపీ పూల్స్‌లో కొన్ని గంటల పాటు సేదతీరి, సాంత్వన పొందుతుంటాయి.ఇవికాక, ముల్తానీ మట్టి మసాజ్, జకుజీ (బాత్ టబ్ థెరపీ)లాంటివీ వీటి కోసం ఏర్పాటు చేశారు. ఇక, ఇందులో నివసించే జంతువుల ఆరోగ్య పరీక్షల కోసం, శస్త్ర చికిత్సలు, ఇతర చికిత్సల కోసమూ ఏర్పాట్లున్నాయి. ఎక్కడికి కావాలంటే అక్కడికి తీసుకువెళ్లగలిగే పోర్టబుల్ ఎక్స్-రే, లేజర్ మెషీన్‌లు, సీటీ, ఎంఆర్ఐ యంత్రాలు, ఐసీయూ, డయాలిసిస్ కేంద్రం, పాథాలజీ ల్యాబ్, ఆపరేషన్ థియేటర్లు, హైపర్ బారిక్ ఆక్సిజన్ ఛాంబర్లు ఉంటాయి. అల్ట్రాసౌండ్, ఎండోస్కోపీలాంటివి పరీక్షలు చేసే పరికరాలూ ఇక్కడ ఉన్నాయి.కేవలం జంతువులను కాపాడి ఆరోగ్యాన్ని బాగు చేయడమే కాదు, వాటి గురించిన పరిశోధనలు జరిపే ప్రత్యేక విభాగమూ వంతారాలో ఏర్పాటయింది. ఆపదలో ఉన్న జంతువుల సంరక్షణ కోసం ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (%×ఖజచీ%), వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ఫర్ నేచర్ లతో కలిసి పనిచేస్తున్నది వంతారా.వివిధ దేశాల్లోని జంతు సంరక్షణ కేంద్రాలతో పాటు ముఖ్యంగా మెక్సికో, వెనెజుల్లాలో ఉన్న రెస్క్యూ సెంటర్ల భాగస్వామ్యమూ ఉంది. భారత్‌లోని నేషనల్ జూ అథారిటీతోనూ టై అప్ అయ్యింది వంతారా. దేశవ్యాప్తంగా జూలను ఏర్పాటు చేసేందుకు మంతనాలు చేస్తున్నది. ఇటీవలే ప్రధాని అధికారికంగా ఓపెన్ చేసిన ఇది, త్వరలో ప్రజలకు అందుబాటులోకి రానుంది.'ఆవులో మూడు కోట్ల దేవతలూ ఉంటారంటారు. నేను ప్రతి ప్రాణిలోనూ దేవుడిని చూస్తాను. వాటికి సేవ చేయడం నిజంగా అదృష్టంగా భావిస్తాను. ఎందుకంటే మనుషులకు సేవ చేసే వాళ్లు చాలామందే ఉంటారు. కానీ నోరులేని ఈ ప్రాణులకు సేవ చేసే వాళ్లు చాలా తక్కువ. అందుకే అలాంటి జంతువుల కోసం ఈ నా ముందడుగు ఉపయోగపడుతుందని ఆశిస్తున్నాను.' అంటూ ప్రేమ పూర్వక గొంతుకతో చెబుతాడు అనంత్. ఆపద నుంచి గట్టెక్కిన ఎన్నో మూగజీవాలకు ఈ నీడ నిజంగా దేవుడి తోడే కదూ!







అక్షరకలం
తెలుగు దినపత్రిక

సంపాదకీయం...

# ఖర్చులు తగ్గింపు... మోడీ నుంచే మొదలవ్వాలి !

మంచో చెడో...ప్రధాని మోడీ చేసిన ఓ సూచన ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇంకా మారాల్సి ఉంది. దీనిపై పైనుంచి కింది వరకు చర్చించాలి. అదేంటంటే ఖర్చులు తగ్గించాలి. బంగారం కొనగూడదు.. ఇంధనం తగ్గించుకుని వాహనాలను మూలన పెట్టాలి. లేదా తక్కువ మోతాదులో ఇంధనం వాడుకోవాలి. దేశహితం కోసం ఇది మంచిదే. అయితే ఎవరు ఖర్చులు తగ్గించాలన్నదే ముఖ్యం. దేశ అర్థిక వ్యవస్థ బలోపేతం కావడానికి ముందుగా ఖర్చుల జాబితాను రూపొందించి తగ్గించాలి. ప్రధాని మొదలు, ఎమ్మెల్యేల వరకు ఖర్చులు తగ్గించే ప్రయత్నం నేటినుంచే మొదలు పెడితే మంచిది. ఇందులో ప్రధానంగా రాజకీయ నాయకలు నుంచి తగ్గింపు మొదలైతే దేశం దరిద్రం పోతుంది. ముందుగా వారి జీతభత్యాల్లో కోత పెట్టాలి. వేలకోట్లు జీతభత్యాలు, విమాన ఖర్చులు, కార్లు, కాన్వాయ్‌ల ఖర్చులు వెంటనే కోత విధించాలి. ప్రధాని పిలుపు మేరకు దేశ ప్రజలు ఇంధన వినియోగం, బంగారం కొనుగోళ్లు, వంట నూనెల వినియోగం 10 శాతం తగ్గించుకుని, ఎరువుల దిగుమతులను 50శాతం మేర తగ్గించి, అనవసర విదేశీ పర్యటనలను మానుకుంటే.. ఏడాదిలో 4500 కోట్ల డాలర్ల మేర విదేశీ మారక ద్రవ్య నిల్వలను ఆదా చేయొచ్చని ఒక అంచనా. అంటే మన కరెన్సీలో దాదాపుగా రూ.4.3 లక్షల కోట్లు అన్న మాట. ఇది మంచి సలహా గనక ఎవరు తగ్గించుకోవాలన్న చర్చ మొదలు పెట్టాలి. అందుకే రాజకీయంగా అవుతున్న దుబారాను ముందుగా తగ్గించాలి. ఈ ఖర్చులు తగ్గితే విదేశీ మారకం నిల్వలు పెరుగుతాయి. దేశ జిడిపి పెరుగుతుంది. ప్రజలకు నిత్యావసర వస్తువులు సరసమైన ధరలకు దక్కుతాయి. రాజకీయ నాయకులు జీతభత్యాలు, కార్లు, విమానాలు, హెలికాప్టర్ల ఖర్చులు, అనవసరంగా విదేశీ టూర్లు, ఉచిత పథకాలు వంటివన్నింటిపైనా బ్యాన్ విధించాలి. ముందుగా ప్రధాని మోడీ టూర్లు తగ్గాలి. సిఎంల ప్రమాణాలకు సిఎంలను, కేంద్రమంత్రులను పిలవడం వల్ల ఎంత ఖర్చయ్యిందో లెక్కలు చెప్పాలి. అట్టహాసపు ప్రమాణ స్వీకారాల ఖర్చును దేశంపై రుద్దడం ఎంతవరకు సమంజసమో ఆలోచించాలి. చంద్రబాబు లాంటి వారు హెలికాప్టర్లు వేసుకుని పెన్షన్లు పంచడానికి వెళ్లడాన్ని నిషేధించాలి. అనవసర ఖర్చులతో రాష్ట్ర ఖజనాలను గుల్లచేసిన వారినుంచి ఆ మొత్తాలను రాబట్టాలి. ఇందుకోసం ఎంతటి కఠిన నిర్ణయమైనా తీసుకున్నా ఫర్వాలేదు. దేశ ఆర్థిక వ్యవస్థ బాగా ఉందంటే...అందుకు విదేశీ మారక నిల్వల మొత్తమే రుజువు. విదేశీ మారక ద్రవ్య నిల్వలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఒక దేశం ఎంత ధనికమైనది, ఎంత సురక్షితమైనది అని చెప్పడానికి ఈ ఫారెక్స్ రిజర్వులు కొలమానం లాంటివి. ఇవి తగ్గుతాయంటే మనం దిగుమతులను తగ్గించాలి. మన వ్యవసాయ ఉత్పత్తులను విదేశాలకు అమ్ముకోవాలి. ఇక్కడ రైతులు ధాన్యం కొనుగోళ్లు లేక దిగాలు పడుతున్నారు. అందువల్ల దేశీయంగా ఉత్పత్తి అయిన వస్తువులను వాడుదాం. అప్పుడు కూడా భారీగా ఖర్చులు తగ్గుతాయి. మోడీ ఇచ్చిన సలహాలను పాజిటివ్‌గా తీసుకుంటే మంచిదే. అయితే ఇది రాజకీయ నాయకులకు మాత్రమే హెచ్చరిక కావాలి. వారే తమ ఇంటి నుంచి సంస్కరణలు ప్రారంభించాలి. ఇకపోతే ప్రధాని మోదీ తన ప్రసంగంలో బంగారం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించడానికి కారణం ఏంటంటే.. భారతీయులు ఏడాదికి సగటున కొనే పసిడి దాదాపు 700–900 టన్నులని అంచనా! దీని విలువ సుమారు రూ.13.69 లక్షల కోట్లు. 2024–25తో పోలిస్తే.. 2025–26లో మన బంగారం దిగుమతులు దాదాపు 24శాతం పెరిగాయి. భారతీయులు కొనే బంగారంలో 90 శాతానికి పైగా విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నదే. అందుకు మనం భారీగా విదేశీ మారక ద్రవ్యాన్ని ఖర్చు చేయాల్సి వస్తోంది. కాబట్టి మోదీ చెప్పినట్లు ఏడాది పాటు బంగారం కొనకుండా ఉంటే కచ్చితంగా మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై భారం కాస్తంతైనా తగ్గుతుంది. ఇందులో ఉన్నత వర్గాల వారి కొనుగోళ్లే ఎక్కువని గుర్తించాలి. ఉన్నత వర్గాల వారు సైతం బంగారం కొనుగోళ్లు చేపట్టకుండా చూడాలి. బంగారం దిగుముతలపై ఆంక్షలు విధించాలి. దీంతో దేశీయంగా ఇళ్లల్లో మూలుగుతున్న బంగారన్ని బయటకు తీసి ఆదాయ వనరుగా మార్చాలి. ఇవన్నీ చేయగలుగుతామని చెప్పాలి. ఇకపోతే ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్రంలో బీజేపీ అధికార పగ్గాలు చేపట్టినప్పుడు, సామాన్యుడు తన కష్టాలన్నీ తీరిపోతాయని, భవిష్యత్తు బంగారం అవుతుందని కలలుగన్నాడు. కానీ కలలు కల్లలు అయ్యాయి. వస్తూత్పత్తి పెరిగింది. దాన్యం దిగుబడులు పెరిగాయి. కానీ ధరలు అమాంతంగా అంతకు రెట్టింపు అయ్యాయి.



విద్యవైద్యం ఖరీదైన వస్తువుగా మారింది. అందుకే ప్రధాని మోడీ మాటలను సానుకూలంగా తీసుకుని నిజాన్ని మాట్లాడుకోవాల్సిన సమయం ఆసన్నమైంది. అచ్చే దిన్ అన్న మోడీ మంచి రోజులు నిజంగా సామాన్యుడి ముంగిట నిలిచాయా అన్నది కూడా చర్చించాలి. కానీ నినాదాల హోరులో నిజాలు సమాధి అయ్యాయి. ప్రభుత్వ ప్రకటనలు చూస్తుంటే భారతదేశం వెలిగిపోతున్నట్లు కనిపిస్తున్నది. కానీ సామాన్యుల బతుకులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా మారింది. ప్రపంచంలోనే 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ, డిజిటల్ ఇండియా విప్లవం, మేక్ ఇన్ ఇండియా అంటూ భారీ నినాదలు బయలుదేరాయి. కానీ రాజకీయ నాయకులు బలపడుతున్నారు. ప్రజలు బలహీన పడుతున్నారు. రాజకీయ నాయకులకు ఊడిగం చేసే దౌర్భాగ్యం పెరుగుతోంది. ఒక దేశంగా మనం ఎంత గర్వంగా తలెత్తుకుంటున్నామో, అదే స్థాయిలో అప్పుల భారంతో తల దించుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తున్నది. అందుకే ఖర్చులు తగ్గించుకోవడం అవసరమే. అది రాజకీయ నాయకలు నుంచి మొదలు కావాలి. మోడీ ఒక నిర్ణయం తీసుకుని పార్లమెంటులో చట్టం చేయాలి. రాజకీయ నాయకుల జీతభత్యాలు, పెన్షన్లు ఎత్తేయాలి. విదేశీ టూర్లు, విమాన ఖర్చులపై ఆంక్షలు విధించాలి. ఉచిత పథకాలను ఎత్తేయాలి. అప్పుడే దేశం బాగుపడుతుంది. మోడీ కోరుకున్న ఖర్చుల తగ్గింపు ఆలోచన కార్యరూపం దాలుస్తుంది.

# దివ్యాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

## దివ్యాంగులకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు

## ఉపకరణాల వినియోగంపై అవగాహన అవసరం.

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.

అక్షర కలం జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రతినిధి

దివ్యాంగులకు విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్లు కల్పించడమే కాక వారి సంక్షేమానికి ప్రభుత్వం అన్ని విధాల సహకరిస్తుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల షెడ్యూల్లో భాగంగా సమగ్ర శిక్ష, అల్మికో సంస్థ ఆధ్వర్యంలో బుధవారం గద్వాల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు సహాయ ఉపకరణాల పంపిణీ శిబిరంలో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగులు వారి పనులు వాళ్ళు చేసుకునేందుకు వీలుగా ఉపకరణాలు దోహదపడతాయన్నారు. తల్లిదండ్రులు ప్రత్యేక అవసరాలు గల తమ పిల్లలకు సహకరించి, బాగా చదివిస్తే దివ్యాంగుల కోటాలో త్వరగా ఉద్యోగాలు వస్తాయని పేర్కొన్నారు. దివ్యాంగులకు ఇచ్చిన ఉపకరణాల వినియోగంపై సంబంధిత అధికారులు అవగాహన కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు చిన్నారులకు కలెక్టర్ చేతుల మీదుగా ఉపకరణాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిఇఓ విజయలక్ష్మి, ఇన్చార్జి డివైఎస్ఓ రామలింగేశ్వర్ గౌడ్, సెక్టోరియల్ అధికారి కర్రెప్ప, ఆల్మికో సంస్థ ప్రతినిధులు సోనీ కుమారి, శోభిత్ ద్వివేది, తదితరులు పాల్గొన్నారు.





# మోడీ విధానాలు దేశానికి ప్రమాదకరం

-అసంతృప్తిలో రాష్ట్ర రైతాంగం

-విబిజిరాం జీ రద్దు కోరుతూ దశల వారీ పోరాటం

-సిపిఐ జిల్లా కౌన్సిల్ సమావేశంలో బాగం హేమంతరావు

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:

ఖమ్మం : మోడీ విధానాలు దేశానికి ప్రమాదకరమని మోడీ పాలనకు రాష్ట్రాల ఎన్నికల గెలుపుతో మోడీ పాలనకు సానుకూలతగా భావించలేమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. బిజెపి గెలుపు వెనక అనేక పార్శ్వాలు దాగి ఉన్నాయని -ఆయన తెలిపారు. భారత కమ్యూనిస్టు ఖమ్మం జిల్లా సమితి సమావేశం బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగింది. పావులూరి మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బాగం హేమంతరావు మాట్లాడుతూ ఓట్ల తొలగింపు, ఎన్నికల కమిషన్ విధానం, ప్రలోభాలు: తదితర అంశాలు బిజెపి గెలుపు వెనక దాగి ఉన్నాయన్నారు. దేశంలో ధరలు పెరిగిపోతున్నాయని ప్రతి సమస్యకు పరిష్కారం కర్మ ఫలమేనన్న వాదాన్ని బిజెపి తీసుకు వస్తుందని ఆయన తెలిపారు. సమస్యలను పరిష్కరించకుండా హిందుత్వ నినాదంతో ప్రజల మధ్య విభజన రేఖ తీసుకు. రావడం ద్వారా లబ్ధి పొందుతుందన్నారు. లేబర్ కోడ్స్, విబిజిరాం జీ పథకాలు ప్రజా వ్యతిరేక నిర్ణయాలని హేమంతరావు తెలిపారు. లేబర్ కోడ్స్కు వ్యతిరేకంగా ఇప్పటికే యావత్ దేశ కార్మికులు పోరాటాలు సాగిస్తున్నారని రాజధాని ఢిల్లీ పరిసరాల్లోనే కార్మికులు నిరంతర పోరాటాలకు సిద్ధమయ్యారని హేమంతరావు తెలిపారు. విబిజిరాం జీ పథకాన్ని కమ్యూనిస్టు పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందని దీనిని రద్దు చేసి యధావిధిగా మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అమలు చేయాలని, వివిధ దశల్లో ఆందోళన చేపడుతున్నామని హేమంతరావు తెలిపారు. ఈ నెల 15న మొదలై పథకం రద్దు చేసేంత వరకు ఆందోళన కొనసాగుతుందన్నారు. రాష్ట్రంలో రైతులు తీవ్ర అసంతృప్తితో





"ఉన్నారని ఒక పక్క రైతు భరోసా పూర్తి స్థాయిలో అమలు చేయకపోవడం, మరో పక్క ధాన్యం, మొక్కజొన్నల కొనుగోళ్లలో విఫలం కావడమే ఈ పరిస్థితికి కారణమని హేమంతరావు తెలిపారు. మొక్కజొన్నలు కొనుగోళ్లలో తీవ్ర జాప్యం జరగడంతో రైతులపై అదనపు భారం -పడుతుందని ఆయన తెలిపారు. రెండు నెలలు దాటిన ఇంత వరకు మొక్కజొన్న రైతుల ఖాతాల్లో ఒక్క రూపాయి కూడా జమ కాలేదని ఆయన తెలిపారు. ధాన్యం రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. క్వింటాకు 10 కేజీల వరకు కోత విధించడంతో పాటు రోజుల తరబడి దిగుమతులు జరగడం లేదని ఎగుమతి ఖర్చు కూడా రైతులకు పెనుభారంగా మారిందని ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరించకపోవడం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా రైతుల్లో ఉన్న అసంతృప్తిని తొలగించేందుకు విస్తృత స్థాయిలో కొనుగోళ్లు ప్రారంభించాలని రైతుల ఇబ్బందులను తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. సంస్థాగత నిర్మాణంపై దృష్టిసారించాలని ఆయన సూచించారు. పార్టీ ప్రజా సంఘాల బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని హేమంతరావు కోరారు. జిల్లా కార్యదర్శి దండి సురేష్ కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టగా ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ ఛైర్మన్ మహ్మద్ -మౌలానా, జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన ధాన్యం సత్వరమే కొనుగోలు చేయాలి...జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అక్షర కలం/ ఖమ్మం:పాలేరు:







కొనుగోలు కేంద్రానికి వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని త్వరితగతిన మద్దతు ధరపై కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. పాలేరు గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాసరెడ్డి లతో కలిసి కోనుగోలు ప్రక్రియ, కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌలిక వసతులను కలెక్టర్ పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని, టోకెన్ విధానాన్ని ఖచ్చితంగా అమలు చేస్తున్నారా, గోనె సంచులు సరిపడా అందుబాటులో ఉన్నాయా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పండించిన వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కట్టుదిట్టంగా నిర్వహించాలని, ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల వివరాలు, వారు తీసుకువచ్చిన వడ్ల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, వడ్ల తేమశాతం ఎప్పటి కప్పుడు రికార్డ్ చేసి కొనుగోలు చేయాలని అన్నారు.మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలులేదని కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాల వద్ద అకాల వర్షాల దృష్ట్యా పంట నష్టపోకుండా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు. రైతుల ధాన్యాన్ని సమయానికి తూకం వేసి సంబంధిత మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని, ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులను ఎక్కువ సేపు వేచి ఉండే పరిస్థితులు రాకుండా కాంటాలు వేగంగా పూర్తి చేయాలని తెలిపారు.కొనుగోలు చేసిన వడ్ల వివరాలను వెంటనే ఓపిఎంఎస్ లో నమోదు చేస్తూ రైతులకు త్వరగా ధాన్యం డబ్బుల చెల్లింపులు జరిగేలా చూడాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వచ్చే ధాన్యం అంచనా ప్రకారం అవసరమైన వెయింగ్, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్, టార్పాలిన్, గన్ని సంచులు మొదలైన మౌలిక వసతుల ఏర్పాటు పకడ్బందీగా ఉండాలని అన్నారు. త్రాగు నీరు, వేసవి కాలం దృష్టా ఓఆర్ఎస్ ప్యాకెట్ లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైస్ మిల్లులకు తరలించేలా పటిష్ట రవాణా వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ ఇచ్చార్జ్ మేనేజర్ సునీల్ రెడ్డి, డిఆర్డీవో శ్రీరాం, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, కూసుమంచి తహసీల్దారు సైదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పని హక్కును హరిస్తున్న మోడీ ప్రభుత్వం

కొత్త నిబంధనలాతో ఉపాధి దూరం -

"కేసగాని ఉపేందర్

15 తేదీన పంచాయతీ కార్యాలయాల వద్ద ధర్నా జయప్రదం చేయండి ధర్నా జయప్రదం చేయండి

అక్షర కలం/ కారేపల్లి:

కారేపల్లి : కేంద్రంలోని మోడి ప్రభుత్వం రాజ్యాంగ బద్ద పని హక్కును హరిస్తుందని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కేసగాని ఉపేందర్ అన్నారు. బుధవారం కారేపల్లి మండలం గాంధీనగర్ లో జరుగుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాన్ని వ్యకాస బృందం సందర్శించింది. కూలీలలో వ్యకాస నేతలు మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అందటం లేదని, రెండు సార్లు ఫోటో విధానంతో ఇబ్బందులు పడుతున్నట్లు కూలీలు తెలిపారు. కూలీలకు సమస్యలు, డిమాండ్ల పరిష్కారానికి ఈ నెల 15 న పంచాయతీ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించనున్నట్లు ఉపాధి కూలీలు అందరు పాల్గొని ఆదరణ జయప్రదం చేయాలని కోరారు ఈసందర్భంగా వ్యకాస నేత కేసగాని ఉపేందర్ మాట్లాడుతూ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఎనఆరఈజీఎస్ ను వీబీజీరాంజీ గా పేరు మార్చటంతో పాటు నిధులలో కోత విధించిందన్నారు. ఉపాధి నిధులలో కేంద్రం 60 శాతం ఇస్తామని మిగతాది 40 శాతం ఇవ్వాలని షరతులతో లక్ష్యం నీరుగారే పరిస్థితి వచ్చిందన్నారు. రోజు వారి కూలీ రూ.307 ఇవాల్సి ఉండగా ప్రస్తుతం రూ.150 కూడా పడటం లేదన్నారు. పని ప్రదేశాలలో టెంట్, నీరు, మెడికల్ కిట్స్ కల్పించటం లేదన్నారు. కూలీలకు ప్రమాధ భీమా కేంద్రం ప్రభుత్వం అమలు చేయాలని ప్రమాదానికి గురైతే రూ.10 లక్షలు సాయం అందించాలన్నారు. ఉపాధి పనులను 200 రోజులకు పెంచి రూ.600 వేతనం, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి కూలీలందరికి ఇస్తానన్నా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రూ.12వేలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకం సమస్యలపై ఈనెల 15 న జిపి కార్యాలయాల ముందు 20 తేదీ న ఖమ్మం కలెక్టర్ వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు సంబంధిత కరపత్రాలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో మౌనిక, నాగమణి బాయమ్మ, సూరమ్మ,దశరథ, కోటయ్య, వెంకన్న, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..




అక్షరకలం
తెలుగు దినపత్రిక

# ఆట

# ఊర్విల్ పటేల్ అరుదైన రికార్డు

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఒక అద్భుతం చోటుచేసుకుంది. చెన్నై సూపర్ సింగ్స్ యువ ఆటగాడు ఊర్విల్ పటేల్ విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగిపోయాడు. కేవలం 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసి ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా 50 పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో చేరిపోయాడు. నేడు చెన్నై వేదికగా లక్నో సూపర్ జయంట్స్ తో జరిగిన మ్యాచ్‌లో ఈ ఫీట్ సాధించాడు. దీంతో సురేష్ రైనా పేరిట ఉన్న పదేళ్ల రికార్డును సమం చేశాడు. రైనా 2014లో పంజాబ్ మీదనే 13 బంతుల్లో హాఫ్ సెంచరీ బాదాడు. ఇప్పుడు ఊర్విల్ అదే ఘనత సాధించడం విశేషం. మైదానం నలుమూలలా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతూ ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. ఈ ఇన్నింగ్స్ చూసిన అభిమానులు ఆశ్చర్యంలో మునిగిపోయారు. పవర్ ప్లే సమయంలోనే ఊర్విల్ తన బ్యాట్ పవర్ ఏంటో చూపించాడు. గ్రౌండ్‌లో ప్రతి బంతిని బౌండరీకి పంపుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. తన అద్భుతమైన హిట్టింగ్ తో స్టేడియం మొత్తం హోరెత్తిపోయేలా చేశాడు. లక్నో బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వకుండా విరుచుకుపడ్డాడు. తన ఇన్నింగ్స్‌లో మొత్తం 8 సిక్సర్లు, 2 ఫోర్లు బాదాడు. పవర్ ప్లే ముగియకముందే తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. వేలంలో తక్కువ ధరకు అమ్ముడైన ఈ ఆటగాడు ఇప్పుడు సంచలనంగా మారాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషిస్తూ అందరి దృష్టిని ఆకర్షించాడు.గతంలో సురేష్ రైనా 2014లో పంజాబ్ మీదనే కేవలం 13 బంతుల్లో యాభై పరుగులు చేశాడు. దశాబ్ద కాలంగా ఆ రికార్డు చెక్కుచెదరకుండా ఉంది. ఇప్పుడు ఊర్విల్ పటేల్ రైనాతో కలిసి ఉమ్మడి రికార్డును నెలకొల్పాడు. ఐపీఎల్ లో అత్యంత వేగంగా హాఫ్ సెంచరీ చేసిన రికార్డు యశస్వి జైస్వాల్ (13 బంతులు) పేరిట ఉంది. కెఎల్ రాహుల్ 14 బంతుల్లో ఈ ఘనత సాధించాడు.






# ముంబై ఇండియన్స్‌కు హార్దిక్ పాండ్యా గుడ్ బై..?

ముంబై ఇండియన్స్‌లో ఏం జరుగుతోంది..? కెప్టెన్ హార్దిక్ పాండ్యా నిజంగానే గాయపడ్డాడా..? లేదా కావాలనే గత రెండు మ్యాచ్‌లకు దూరమయ్యాడా..? మేనేజ్‌మెంట్‌తో విభేదాల రావడంతో టీమ్‌ను వీడాలని నిర్ణయించుకున్నాడా..? ఈ ప్రశ్నలకు బలాన్ని చేకూర్చేలా ముంబై ఇండియన్స్ అకౌంట్‌ను అన్‌ఫాలో చేసి.. కొన్ని గంటల తర్వాత మళ్లీ ఫాలో చేయడం చర్చనీయాంశంగా మారింది. తన సోషల్ మీడియా ఖాతాల్లో ముంబై ఇండియన్స్‌కు చెందిన పోస్టులను మొత్తం డిలీట్ చేశాడు. గత సీజన్‌లో ప్లే ఆఫ్స్‌కు చేరిన ముంబై.. ఈసారి దారుణమైన ప్రదర్శనతో పాయింట్ల పట్టికలో కింది నుంచి రెండోస్థానంలో ఉంది. ఆడిన 11 మ్యాచ్‌ల్లో కేవలం మూడు విజయాలు మాత్రమే సాధించింది. ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా తప్పుకుంది. మొదటి మ్యాచ్‌ను విజయంతో ఆరంభించినా.. ఆ తరువాత టీమ్ పూర్తిగా గాడి తప్పింది.




# గోల్డెన్ డకౌట్లలో ముందు వరుసలో కోహ్లీ

ముంబై ఇండియన్స్‌తో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ గోల్డెన్ డకౌట్ అయ్యాడు. ఆడిన తొలి బంతికే కోహ్లీ పెవిలియన్‌కు చేరుకున్నాడు. దీపక్ చాహర్ బౌలింగ్‌లో రాజ్ బవా క్యాచ్ అందుకోవడంతో ఔట్ అయ్యాడు. దీంతో విరాట్ కోహ్లీ నిరాశగా పెవిలియన్ బాట పట్టాడు. ఐపీఎల్ చరిత్రలో కోహ్లీకి ఇది 12 డకౌట్ కాగా.. 8వ గోల్డెన్ డకౌట్ కావడం గమనార్హం. ఇక ఐపీఎల్ చరిత్రలో అత్యధిక సార్లు గోల్డెన్ డకౌట్ అయిన జాబితాలో కోహ్లీ మూడవ స్థానంలో నిలిచాడు. ఇక ఈ జాబితాలో రషీద్ ఖాన్ ఫస్ట్ ప్లేస్‌లో ఉన్నాడు. అతడు 12 సార్లు గోల్డెన్ డకౌట్‌గా పెవిలియన్‌కు చేరుకున్నాడు. ఆ తరువాత గ్లెన్ మాక్స్‌వెల్ ఉన్నాడు. అతడు 10 సార్లు గోల్డెన్ డకౌట్ అయ్యాడు.

అక్షరకలం
తెలుగు దినపత్రిక

# సినిమా
CINEMA



# విజయ్ పై ప్రియాంక వ్యాఖ్యలు వైరల్

గ్లోబల్ స్టార్‌గా ఓ వెలుగు వెలుగుతున్న ప్రియాంక చోప్రా సినీ ప్రయాణం ప్రస్తుత తమల సిఎం, హీరో విజయ్‌తో మొదలైంది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, ఆయన గురించి గతంలో ప్రియాంక చోప్రా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో మళ్లీ వైరల్ అవుతున్నాయి. 2002లో విడుదలైన తమిజన్ సినిమాతో ప్రియాంక చోప్రా సినీ పరిశ్రమలో అడుగుపెట్టారు. ఈ చిత్రంలో విజయ్ హీరోగా నటించగా, ప్రియాంక హీరోయిన్‌గా కనిపించారు. అప్పట్లో కొత్తగా ఇండస్ట్రీలోకి వచ్చిన ప్రియాంకకు తమిళ భాష కూడా తెలియదట. ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నాకు అప్పట్లో తమిళం అస్సలు రాదు. డైలాగులను కాగితంపై రాసుకుని బట్టీ పట్టి చెప్పేదాన్ని. సినిమాల షూటింగ్ ఎలా జరుగుతుంది? సెట్స్‌లో పరిస్థితులు ఎలా ఉంటాయి? అనే విషయాలపై కూడా పెద్దగా అవగాహన లేదు. థియేటర్‌లో సినిమాలు చూడడమే నాకు తెలిసిన అనుభవం అంటూ గుర్తుచేసుకున్నారు. అయితే 'తమిళన్' షూటింగ్ సమయంలో విజయ్‌కు ఉన్న అభిమాన గణాన్ని చూసి తాను పూర్తిగా ఆశ్చర్యపోయానని ప్రియాంక తెలిపారు. షూటింగ్ జరుగుతున్న ప్రదేశాలకు వందలాది అభిమానులు వచ్చేవారని, సెట్స్‌లోకి రావడానికి కూడా పోటీ పడేవారని చెప్పారు. విజయ్ డ్యాన్స్ చేస్తున్నా, డైలాగులు చెబుతున్నా అభిమానులు ఆయననే చూస్తూ ఉండేవారు. ఆ క్రేజ్ చూసి నేను షాక్ అయ్యాను.



# 2027 డిసెంబర్‌కు కల్కి-2 విడుదలకు ప్లాన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, వైవిధ్యభరిత దర్శకుడు నాగ్ అశ్విన్ కలయికలో వచ్చిన కల్కి 2898 ఎడి భారతీయ సినిమా స్థాయిని ప్రపంచవ్యాప్తంగా మరోస్థాయికి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. వెయ్యి కోట్లకు పైగా వసూళ్లు సాధించిన ఈ విజువల్ వండర్ ఇప్పుడు రెండో భాగంతో మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రానుందనే వార్తలు అభిమానుల్లో ఉత్సాహాన్ని పెంచుతున్నాయి.మొదటి భాగం ముగింపులో వచ్చిన ట్విస్టులు, ప్రభాస్ పాత్రకు సంబంధించిన ఎలివేషన్స్, కమల్ హాసన్ ఎంట్రీ ప్రేక్షకుల్లో భారీ ఉత్కంఠను రేకెత్తించాయి. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'కల్కి 2'పైనే ఉంది.తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రాన్ని 2027 డిసెంబర్ నాటికి విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్లు సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. భారీ స్థాయిలో ఉండే విజువల్ ఎఫెక్ట్స్, సీజీఐ పనుల కోసం ఎక్కువ సమయం అవసరమవుతుండటంతో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. హాలీవుడ్ స్థాయి విజువల్స్‌తో భారతీయ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతి ఇవ్వాలనే లక్ష్యంతో దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ఇప్పటికే మొదటి భాగం చిత్రీకరణ సమయంలోనే సీక్వెల్‌కు సంబంధించిన సుమారు 30 శాతం షూటింగ్ పూర్తయినట్లు సమాచారం. ప్రస్తుతం హైదరాబాద్‌లో వేసిన భారీ సెట్స్‌లో అమితాబ్ బచ్చన్,కమల్ హాసన్ లపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రభాస్ ప్రస్తుతం 'స్పిరిట్', 'ఫౌజీ' వంటి భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నప్పటికీ, వచ్చే ఏడాది ప్రారంభంలో 'కల్కి 2' కీలక షెడ్యూల్స్‌లో పాల్గొనే అవకాశం ఉందని సమాచారం. మేకర్స్ ప్రణాళిక ప్రకారం 2027 ఏప్రిల్ నాటికి మొత్తం షూటింగ్ పూర్తి చేసి, ఆ తర్వాతి నెలలను పూర్తిగా పోస్ట్ ప్రొడక్షన్ పనులకే కేటాయించనున్నట్లు టాక్ వినిపిస్తోంది.ఈ సీక్వెల్‌లో ప్రభాస్ పోషిస్తున్న భైరవ, కర్ణ పాత్రలకు మరింత ప్రాధాన్యం ఉండనుందని తెలుస్తోంది. ముఖ్యంగా ప్రభాస్, కమల్ హాసన్ మధ్య జరిగే పవర్‌ఫుల్ పోరాట సన్నివేశాలు సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలుస్తాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. మొదటి భాగం కేవలం కథకు పరిచయం మాత్రమేనని, అసలు యుద్ధం రెండో భాగంలోనే ప్రారంభమవుతుందని దర్శకుడు నాగ్ అశ్విన్ ఇప్పటికే సంకేతాలు ఇచ్చారు. దీంతో 'కల్కి 2'పై అంచనాలు రోజురోజుకీ పెరుగుతున్నాయి. అన్ని అనుకున్నట్లే జరిగితే 2027 డిసెంబర్‌లో 'కల్కి 2' ప్రపంచవ్యాప్తంగా భారీ సంచలనం సృష్టించడం ఖాయమనే అభిప్రాయం ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమవుతోంది.

# విశ్వంభర మూవీ పై భారీ అంచనాలు

మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు వశిష్ట తెరకెక్కిస్తున్న భారీ సోషియో ఫాంటసీ చిత్రం విశ్వంభరపై మరోసారి సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ మొదలైంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా విడుదల చేయనున్నారనే వార్తలు ఇటీవల వైరల్‌గా మారాయి. యూవీ క్రియేషన్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో త్రిష కథానాయికగా నటిస్తోంది. చాలా కాలం క్రితమే విడుదల కావాల్సిన ఈ సినిమా, పలు కారణాలతో వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. ముఖ్యంగా ప్రస్తుతం టాలీవుడ్‌లో సీక్వెల్స్ ట్రెండ్ బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో, 'విశ్వంభర'ను కూడా రెండు భాగాలుగా తీసుకురావాలని మేకర్స్ ఆలోచిస్తున్నారనే ప్రచారం జోరందుకుంది. అయితే ఈ వార్తలపై దర్శకుడు వశిష్ట తాజాగా స్పందిస్తూ క్లారిటీ ఇచ్చారు. 'రెండు పార్ట్స్‌గా వస్తున్న విశ్వంభర' అంటూ సోషల్ మీడియాలో వచ్చిన ఓ పోస్టుకు స్పందించిన ఆయన.. 'అవునా.. నిజమా?' అంటూ వెటకారంగా రిప్లై ఇచ్చారు. దీంతో ప్రస్తుతం ఈ సినిమా రెండు భాగాలుగా విడుదలయ్యే ఆలోచన లేదనే విషయం స్పష్టమైంది. ఇక సినిమా షూటింగ్ దాదాపు పూర్తయినప్పటికీ, విడుదల మాత్రం ఇంకా ఆలస్యమవుతోంది. దీనికి ప్రధాన కారణం భారీ స్థాయిలో జరుగుతున్న విజువల్ ఎఫెక్ట్స్, గ్రాఫిక్స్ పనులేనని సినీ వర్గాలు చెబుతున్నాయి.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# మన పిల్లలను ప్రభుత్వ బడికే పంపుదాం

## ప్రభుత్వ బడుల బలోపేతమే లక్ష్యం

### డీఈవో బిక్షపతి

### నేడు జిల్లావ్యాప్తంగా మెగా పేరెంట్ టీచర్ మీటింగ్

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' లో భాగంగా విద్యా వారోత్సవాలు నల్లగొండ జిల్లాలో అత్యంత వేడుకగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా నాలుగవ రోజైన నేడు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, భవితా కేంద్రాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడి బాట, మెగా పేరెంట్ టీచర్ మీటింగ్ నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి ఆదేశించారు. పాఠశాలలను పండుగ వాతావరణంలో అలంకరించి, స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ ఈ క్రింది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

**కార్యక్రమాల వివరాలు...**

ఉదయం 08:30 -- 09:30 వంటల పోటీలు విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో మధ్యాహ్న భోజన వంట కార్మికులకు పాఠశాల స్థాయిలో పోటీలు నిర్వహించడం. ఉదయం 09:30 -- 11:30 తల్లిదండ్రుల సమావేశం.. ప్రభుత్వ పాఠశాలల్లో లభించే వసతులపై (యూనిఫాం, ఉచిత పుస్తకాలు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం, స్మార్ట్ బోర్డులు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అందే అలవెన్సులు మరియు థెరపీ సేవలు) అవగాహన కల్పించడం. ఉదయం 11:30 -- 12:00 పూర్వ విద్యార్థుల సమ్మేళనం.. ఉన్నత స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థుల చేత ప్రస్తుత విద్యార్థులకు స్ఫూర్తిదాయక ప్రసంగాలు చేయించడం. మధ్యాహ్నం 12:00 -- 01:00 ప్రజాప్రతినిధులతో ముఖాముఖి..పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి నాయకుల సహకారం కోరడం. అనంతరం వంటల పోటీ విజేతలకు 'ఉత్తమ చెఫ్' అవార్డుల ప్రధానం. మధ్యాహ్నం 01:00 -- 02:00 భోజన విరామం, ర్యాలీ.. సామూహిక భోజనాల అనంతరం ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రజాప్రతినిధులతో కలిసి గ్రామంలో ఎన్రోల్‌మెంట్ డ్రైవ్ ర్యాలీ నిర్వహించడం. కాగా జిల్లాలోని అందరు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు ఈ సూచనలను విధి గా పాటించి, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచడానికి కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశించారు.

## చేనేత కళాకారులకు ఉచిత మెగా వైద్య శిబిరం

అక్షర కలం,(చౌటుప్పల్):





యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయనపురం మండల పరిధిలోని పుట్టపక గ్రామంలో కలెక్టర్,జౌళిశాఖ వైద్య అధికారుల ఆదేశాల మేరకు చేనేత వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కళాకారులకు ఆరోగ్య పరిరక్షణ కోసం చేనేత కళాకారులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరన్ని డిఎం,హెచ్ఓ మనోహర్,సర్పంచ్ గజం అనిత సత్యనారాయణ, మాజీ సర్పంచ్ సామల భాస్కర్,వైద్య అధికారులతో కలిసి బుధవారం ప్రారంభించారు.ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ ఫిజీషియన్,కంటి వైద్యనిపుణులు, ఆర్థోపెడిక్ వైద్యనిపుణులు,బిపి,షుగర్,పరీక్షలు నిర్వహించారు.అవసరమైన వారికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించారు.చేనేత కార్మికులకు కంటి సమస్యలు ఆరోగ్య సమస్యల పై కార్మికులకు ప్రభుత్వం కార్మికుల వద్దకే మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడాన్ని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుమన్ కళ్యాణ్,రవీనా,జోష్ణ,సూపర్వైజర్స్, ఏఎన్ఎంలు,డివో రాజేశ్వర్ రెడ్డి,సిడి రమాకాంత్,మల్లికార్జున్,సోనీ, రాజేశ్వరి,ఆశా వర్కర్లు,చేనేత కార్మికులు,తదితరులు,పాల్గొన్నారు.

## గౌరవప్రదమైన జీవితానికి.. మా ఇందిరమ్మ ఇల్లు నిదర్శనం

### సొంతింటి కలను నిజం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం



అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ఎనిమిది ఇండ్లు మంజూరు అయ్యాయి.ఇందులో భాగంగా పూర్తయిన ఇళ్లను నేడు గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ చెరుకుపల్లి బీరయ్య,ఓబిసి మండల అధ్యక్షులు ఇందిమ్మ ఇంటి కమిటీ సభ్యులు గణం అంజయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ జంగయ్య,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్,వార్డు మెంబర్ సుర్కంటి జనార్ధన్ రెడ్డి,బాలగోని మల్లేష్,గణం శివశంకర్, పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బాలగోని గోపాల్,పగరెక్క యాదగిరి,బాలగోని మల్లేష్,బాలగోని పద్మయ్య,గ్రామస్తులు,తదితరులు, పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం


### భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన కాసుల సాయి బుధవారం ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా, కాంగ్రెస్ పారీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి ఆత్మీయ అతిథులుగా హాజరయ్యారు. నాయకులు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేసి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చడంలో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు సత్తిరెడ్డి, బీబీనగర్ సర్పంచ్ పంజాల నందిని శ్రీనివాస్ గౌడ్, పి ఎ సి ఎస్ వైస్ చైర్మన్ బాలకృష్ణ , మాజీ ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి , వార్డు సభ్యులు పంజాల



ప్రవీణ్, కాసుల మహేష్ గౌడ్, బుర్రి సుదర్శన్, సోమా శివ కుమార్, రోడ్ల శ్రీను, కాంగ్రెస్ నాయకులు కాసులు సత్యనారాయణ గౌడ్, కాసుల వెంకటేష్ గౌడ్, పింగల్ అన్న సేవదల్ గౌరవ అధ్యక్షులు కాసుల రఘునందన్ గౌడ్, పంజాల సదానంద గౌడ్, దేవరుప్పల శ్రీధర్, పంజాల వేణు గౌడ్, యూత్ కాంగ్రెస్ పట్టణ శాఖ అధ్యక్షులు ఉప్పలంచి శ్రీకాంత్, కాసుల అజయ్ గౌడ్, బద్దం వాసుదేవ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఉరుమడ్లలో ఘనంగా శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ జన్మదిన వేడుకలు



అక్షర కలం : చిట్యాల

ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, 'ఆర్ట్ ఆఫ్ లివింగ్' వ్యవస్థాపకులు శ్రీశ్రీ రవిశంకర్ గురూజీ జన్మదిన వేడుకలు నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో గురువారం అత్యంత వైభవంగా జరిగాయి. గ్రామ క్రీడా ప్రాంగణం మరియు శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో 'యువ సమ్మేళనం' నిర్వహించారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత ఈ కార్యక్రమాన్ని పల్లపు బుద్ధుడు పర్యవేక్షించి, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో యువత తీవ్ర ఒత్తిడి, ఆందోళనలకు లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సుదర్శన క్రియ, యోగా మరియు ధ్యానం వంటి సాధనల ద్వారానే మానసిక ప్రశాంతత లభిస్తుందని, యువత వ్యసనాలకు దూరంగా ఉండి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా గురూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పండ్లు, మిఠాయిలు మరియు స్నాక్స్ పంపిణీ చేశారు. ?ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ ?కోనేటి యాదగిరి , మాజీ ఎంపీటీసీ ?పోలగొని స్వామి , గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ?చెరుకు సైదులు , ?వార్డు సభ్యులు పాకాల దినేష్, మెడబోయిన స్వాతి శ్రీను, బోయ స్వామి గుత్తా రవీందర్ రెడ్డి, గంగపురం వెంకన్న, ఉయ్యాల మల్లేష్, మాదగాని నరేష్, పల్లపు రామకృష్ణ, జనగాం స్వామి ?ఉరుమడ్ల హాకీ క్రీడా వాలంటీర్ గంగపురం రాము తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల హక్కుల పరిరక్షణకు ఏకైక వేదిక టీయుడబ్ల్యూజే (ఐజేయు)

అక్షర కలం : చిట్యాల



జర్నలిస్టుల సమస్యలు టియుడబ్ల్యూజే (ఐజేయు) సంఘం వల్లే పరిష్కారం అవుతాయని , వారి హక్కుల కోసం జర్నలిస్టులంతా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) లో సభ్యత్వం తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగిన యూనియన్ మండల శాఖ సర్వసభ్య సమావేశం మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా క్లబ్ కార్యదర్శి పెద్ది నరేందర్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం నుండి మండల కేంద్రాల వరకు పనిచేసే జర్నలిస్టులకు అధిక సంఖ్యలో అక్రిడియేషన్ కార్డుల మంజూరుకు ఎనలేని కృషి చేసిన సంఘం టీయుడబ్ల్యూజే (ఐజెయు) అని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో యూనియన్ నాయకులు మంతనాలు జరుపుతున్నారని, త్వరలోనే అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులందరూ సభ్యత్వాలను స్వీకరించాలని బయన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మెండే వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరిపల్లి శ్రీనివాసులు, నాయకులు మిరియాల ప్రకాష్, ఏళ్ల వెంకన్న, కూనూరు మధు, అమరోజు వెంకన్న, జిట్ట మల్లేష్, సురేపల్లి సూర్యనారాయణ, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు..



# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మేటిగా నిలవాలి

### మున్సిపల్ కమిషనర్ శరత్ చంద్ర

### వచ్చే వారం 'ఇండీ పప్పీ అడాప్షన్' కార్యక్రమం

### దత్తత తీసుకునే వారికి సర్టిఫికెట్లు

అక్షరకలం నల్గొండ



నల్గొండ నగరాన్ని స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అగ్రస్థానంలో నిలిపేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మున్సిపల్ కమిషనర్ బి. శరత్ చంద్ర ఆదేశించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో సెక్షన్ హెడ్‌లు, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, మెప్మా సిబ్బందితో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నల్గొండకు మెరుగైన ర్యాంకు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్ ద్వారా సిటిజన్ ఫీడ్‌బ్యాక్ నమోదు చేయించాలి. అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచాలని సూచించారు. ప్రజలను భాగస్వాములను చేస్తూ "స్వచ్ఛమైన నల్గొండ"ను సాకారం చేయాలి. ?రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యాచరణ లో భాగంగా ఇండీ పప్పీ అడాప్షన్ (దేశీ కుక్క పిల్లల దత్తత) కార్యక్రమంపై కమిషనర్ ప్రత్యేక సమీక్ష చేపట్టారు. ప్రతి వార్డులో ఉన్న కుక్క పిల్లల వివరాలను సేకరించి, ఆదివారం నాటికి నివేదిక అందించాలని వార్డు అధికారులను, మెప్మా రిసోర్స్ పర్సన్లను ఆదేశించారు. వచ్చే వారం నిర్వహించబోయే దత్తత కార్యక్రమంలో కుక్క పిల్లలను దత్తత తీసుకునే వారికి మున్సిపల్ కార్పొరేషన్ తరపున అడాప్షన్ సర్టిఫికెట్ అందజేస్తారు. పెంపుడు కుక్కలకు ఉచితంగా టీకాలు వేసే కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేయనున్నారు. జంతు సంరక్షణ పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని, వెటర్నరీ శాఖతో సమన్వయం చేసుకొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, మెప్మా టీఎంసీలు, వార్డు అధికారులు, ఇతర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అక్షర కలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి, నాణ్యమైన విద్య అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి





యాదాద్రి భువనగిరి అక్షర కలం

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి, నాణ్యమైన బోధన, డిజిటల్ లెర్నింగ్, విద్యార్థుల సంక్షేమం మరియు సమాజ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యా వారోత్సవాలను ఆయన ప్రారంభించారు. నియోజకవర్గ స్థాయిలో మున్సిపల్ చైర్మన్, సర్పంచ్, వార్డు మెంబర్ లకు వర్క్ షాప్ నిర్వహించారు. విద్యా శాఖ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పెండింగ్ పనులను పూర్తి చేసుకుని అభివృద్ధి పథంలో ముందుండేలా ప్రజా ప్రభుత్వం విద్య పై ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరుగుదొడ్లు, కాంపౌండ్ వాల్స్ , అదనపు తరగతి గదులు మరమ్మత్తులు చేసుకోవడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం విద్యకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ "ఇంటిగ్రేటెడ్ స్కూల్స్" నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, కిచెన్ షెడ్, సోలార్ ఫెన్సింగ్, తదితర పెండింగ్ పనులు పూర్తి చేసుకోవడం జరుగుతుందన్నారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ ,మైనారిటీ హాస్టల్స్ లో ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఇంటర్నేషనల్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మెరుగుపరచడం జరుగుతుందని అందులో భాగంగా ప్రతి పేద విద్యార్థి మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగేలా అన్ని సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ప్రతి నియోజకవర్గ స్థాయిలో కూడా పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందన్నారు.

విద్యతో ఏదైనా సాధ్యమౌతుందని, ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించిందని ,ప్రభుత్వ పాఠశాలలకు అనేక వసతులు కల్పించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని 40 శాతం మెస్ చార్జీలు, కాస్మోటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అందులో భాగంగా విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి రుచికరమైన భోజనం అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న వసతుల పై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరిగిందన్నారు. జూన్ 2 నుండి ప్రీ- ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ స్థాయి విద్యార్థులందరికీ ఉదయం అల్పాహారం, పాలు, జావ వంటివి అందించడం జరుగుతుందని తదనుగుణంగా విద్యార్థుల్లో సృజనాత్మకత మెరుగుపడుతుందని అన్నారు. గతంలో పోలిస్తే ప్రస్తుతం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగిందని అన్నారు. జిల్లాలో పదవ తరగతిలో ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేటుకు దీటుగా ఉత్తీర్ణత ఫలితాలు విద్యార్థులు సాధించారన్నారు. అందుకు గాను ప్రభుత్వ పాఠశాలల్లో అద్భుతమైన ఉపాధ్యాయులు ఉన్నారని వారిని కొనియాడారు. జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ మన జిల్లాలో పదవ తరగతి పరీక్షలలో మంచి మార్కులు వచ్చాయని , గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతం పెరిగేలా చూడాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతుల సదుపాయాలు, మంచి వాతావరణంలో స్కూల్స్ ఉన్నాయన్నారు. ప్రభుత్వం విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని అల్పాహారం, రాగి జావా, మధ్యాహ్నం భోజనంలో మంచి పౌష్టికాహారం అందించడం జరుగుతుందని అన్నారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం అమలు చేస్తామని తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో ఒక తెలంగాణ పబ్లిక్ స్కూల్ లో, ఒకే ప్రాంగణంలో ప్రీ - ప్రైమరీ నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యా ను అందించడం జరుగుతుందని, ఆధునిక వసతులు, క్రీడా ప్రాంగణాలు , సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి వేదికలుగా మారుతున్నాయని అన్నారు. జిల్లాలో భవిత సెంటర్లు ఉన్నాయని తెలిపారు. రెసిడెన్షియల్ స్కూల్లో నిరంతరం పర్యవేక్షణ కోసం స్పెషల్ ఆఫీసర్ నియమించడం జరిగిందని అన్నారు. జిల్లాలో జనాభా గణన జరుగుతుందని, జిల్లా ప్రజలందరూ ఎన్యుమరేటర్లకు సహకరించాలని , ఈ డాటా వలన ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందుతాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్కువ మంది విద్యార్థులను చేర్పించేందుకు కృషి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్ పర్సన్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, జడ్పీ సీఈవో శోభారాణి, జిల్లా విద్యాధికారి సత్యనారాయణ జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, మండల ఎడ్యుకేషన్ అధికారులు, సర్పంచ్ లఫోరం అధ్యక్షులు కొప్పుల వెంకటరెడ్డి, భువనగిరి మున్సిపల్ చైర్మన్ శ్రీవాణి, వైస్ చైర్మన్ మంజుల, ఆలేరు మున్సిపల్ చైర్ పర్సన్ బాలామణి, సర్పంచులు, కౌన్సిలర్లు సంబధిత అధికారులు పాల్గొన్నారు

## నార్కట్‌పల్లిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



అక్షర కలం : నకిరేకల్ నియోజకవర్గం

నార్కట్‌పల్లి స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని జాతీయ 65వ నెంబర్ జాతీయ రహదారిపై రెడ్డయ్య ఫ్యాక్టరీ సమీపంలో బుధవారం (మే 13) ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం కనుగొనబడింది. రోడ్డు పక్కన చెట్ల పొదల్లో సుమారు 42 ఏళ్ల వ్యక్తి మృతదేహాన్ని గ్రామ పంచాయతీ సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయి, తల భాగంలో పురుగులు పట్టిన స్థితిలో ఉంది. మృతుడు భిక్షాటన చేసే వ్యక్తిగా పోలీసులు ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని మృతదేహాన్ని గుర్తింపు కోసం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ సంఘటనపై నార్కెట్ పల్లి ఎస్.ఐ. పి. విష్ణుమూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ?మృతుడికి సంబంధించిన సమాచారం తెలిసిన వారు నార్కట్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## పలు వివాహా వేడుకలకు హాజరైన గద్వాల ఎమ్మెల్యే



అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి

ఈరోజు గద్వాల నియోజకవర్గంలోని మల్దకల్ మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలలో లిగద్వాల ఎమ్మెల్యే శ్రీ బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన జరిగినది. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర వాల్మీకి ఫెడరేషన్ కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు మాజీ ఎంపీపీలు రాజారెడ్డి, విజయ్, మజీ వైస్ ఎంపీపీ వీరన్న, సీనియర్ నాయకులు సత్య రెడ్డి సురేందర్ రెడ్డి నాయకులు చక్రధర్ రెడ్డి మైలగడ్డ చంద్రశేఖర్, నారాయణ, శ్రీనివాస్ రెడ్డి, రామాంజనేయులు, వెంకటన్న, పరశు రాముడు, తిమ్మప్ప, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్రం వైఫల్యం -- ఎన్.టి.ఏ రద్దు చేయాలి :

### విజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల ప్రశాంత్:

హైదరాబాద్ : మే 13, ( అక్షర కలం న్యూస్ ):

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నీట్ పరీక్ష గత 22 లక్షల మంది విద్యార్థుల కలలను చిన్నాభిన్నం చేస్తోందని, పరీక్షలను పారదర్శకంగా నిర్వహించడంలో విఫలమవుతూ వరుస పేపర్ లీకేజీలకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్.టి.ఎ) ను తక్షణమే రద్దు చేసి, పరీక్షల నిర్వహణ బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పేరాల ప్రశాంత్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, మే 3న దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో జరిగిన లీకేజీల కారణంగా రాత్రింబవళ్లు కష్టపడి చదివిన లక్షలాది మంది విద్యార్థుల శ్రమ వృథా అయిందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో పరీక్షల నిర్వహణపై రాష్ట్రాల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరించి, మొత్తం వ్యవస్థను ఎన్.టి.ఏ చేతుల్లో పెట్టడంతో పారదర్శకత పూర్తిగా దెబ్బతిందని, ఫలితంగా వరుసగా పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని విమర్శించారు. గతంలో 2024లో జరిగిన నీట్, నెట్ పరీక్షల పేపర్ లీకుల కారణంగా దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వచ్చినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి సంస్కరణలు చేపట్టకుండా మళ్లీ అదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తోందని అన్నారు. దీంతో విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. తక్షణమే నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర న్యాయ విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, లీకేజీల వల్ల నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ఎన్.టి.ఏ ను రద్దు చేసి, ప్రవేశ పరీక్షల నిర్వహణ అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకే అప్పగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.



# ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధి

అక్షరకలం నల్గొండ



ప్రభుత్వ విద్య ద్వారానే విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి వికాసం జరుగుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి కే. అశోక్ పేర్కొన్నారు. ప్రభుత్వ బడులలో పిల్లల నమోదు పెంచడానికి, విద్యాభివృద్ధికి స్థానిక ప్రజా ప్రతినిధులు బడిబాట కార్యక్రమంలో పాల్గొని కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం, మే 11 నుండి 17 వరకు జరుగుతున్న విద్యా వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు కోదాడ పట్టణంలో సిసి రెడ్డి విద్యా నిలయంలో ఏర్పాటు చేసిన కోదాడ నియోజకవర్గం లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడినారు.ప్రభుత్వ బడుల నిర్వహణలో ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యం, పర్యవేక్షణ జరగాలని సూర్యాపేట జిల్లా విద్యాధికారి కె.అశోక్ గారు కోరారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా నాణ్యమైన విద్య అందరికీ సమాన విద్యాలభిస్తుందని, 2026 పదవ తరగతి పరీక్షల ఫలితాలలో సూర్యాపేట జిల్లా రాష్ట్ర స్థాయిలో ఏడవ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణమని తెలిపారు. అందరి సమిష్టి రానున్న విద్యా సంవత్సరంలో మొదటి మూడు స్థానాలలో ఉండేందుకు ప్రణాళికబద్ధంగా కృషి జరుగుతుందని తెలిపారు. 2026- 27 విద్యా సంవత్సరంలో గ్రామీణ పట్టణ ప్రాంతాల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యాభివృద్ధికి తెలంగాణ పబ్లిక్ స్కూల్స్, యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మధ్యాహ్న భోజనంతోపాటు రానున్న విద్యా సంవత్సరంలో పాఠశాలలో ఉదయం పూట అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. ఎడ్యుకేషన్ కిట్, నోట్ బుక్స్, టెక్ట్స్ బుక్స్, స్కూలు డ్రెస్సు సకాలంలో అందించడం ద్వారా తోడ్పాటునందిస్తుందని తెలిపినారు. సూర్యాపేట జిల్లా ఎం పి ఓ రాంబాబు గారు, డి ఎల్ పి ఓ పార్థసారధి గారు మాట్లాడుతూ, స్థానిక ప్రజా ప్రతినిధులు సర్పంచులు మున్సిపాలిటీ కౌన్సిలర్లు ప్రభుత్వ బడి విద్యా పథకాలను ప్రతినెల సందర్శించి పరిశీలించాలని, పిల్లల నమోదు, హాజరు శాతం పెరుగుదలకు, బడి ఈడు పిల్లలు బడిలో ఉండేటట్లు డ్రాప్స్ రేటు తగ్గేటట్లు, స్థానిక విద్యావేత్తలు పాఠశాల పూర్వ విద్యార్థుల దాతల సహాయ సహకారాలను తీసుకుని పాఠశాల మౌలిక వసతుల కల్పనలో, సాంకేతిక విద్య ప్రభుత్వ బడుల సర్వాంగ సుందరంగా ఆకర్షణీయంగా తీర్చిదిద్దటంలో మనందరి బాధ్యతగా భాగస్వామ్యం తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ విద్య ప్రాధాన్యతను, ప్రైవేటు విద్యా ప్రభుత్వ విద్య మధ్య వ్యత్యాసాలను గ్రామస్థాయి సమావేశం ఏర్పాటు చేసుకొని తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో ప్రతినెల జరిగే ఎస్ఎంసి, పిటిఏ సమావేశాలలో గ్రామ సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొని ఉపాధ్యాయులతో సత్సంబంధాలు సూచనలు సలహాలతో ప్రభుత్వ బడుల బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పీఎం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన జానపదాలు ఆకట్టుకున్నాయి.విద్యా వారోత్సవాలు అవగాహన శిక్షణ కార్యక్రమానికి కోదాడ మండల విద్యాధికారి ఎండి. సలీం షరీఫ్ అధ్యక్షత వహించగా, అనంతగిరి, చిలుకూరు, మునగాల ,నడిగూడెం, మోతే, మండలాల ఎంఈఓ లు శ్రీనివాసరావు, నరసింహారెడ్డి, వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, గోపాల్ రావు, డి ఆర్ పి వి. రమేషు మాట్లాడినారు. కోదాడ నియోజకవర్గస్థాయి వివిధ మండలాల ఏం ఆర్ సి సిబ్బంది, ఉపాధ్యాయులు ఎస్. కె ఖాజామీయా, బడుగుల సైదులు, పద్మ, విజయ కోదాడ నియోజకవర్గం గ్రామ సర్పంచులు, కోదాడ మున్సిపాలిటీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.



అక్షరకలం
తెలుగు దినపత్రిక
నల్లగొండ-సూర్యాపేట-యాదాద్రి

# అభివృద్ధికి "పునాది" విద్య

## ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

## శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పిలుపు

## నెలకు ఒకసారి బడిని సందర్శించండి

## సర్పంచులు, కార్పొరేటర్లకు గుత్తా సూచన

ఉమ్మడి నల్లగొండ బ్యూరో అక్షరకలం







అభివృద్ధికి పునాది విద్య అని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి అన్నారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నల్గొండ టిటిడిసి లో నియోజకవర్గ స్థాయి సర్పంచులు, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులకు విద్యపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే విద్య ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 8 శాతం విద్య కోసం కేటాయిస్తున్నదని తెలిపారు. ప్రతి సర్పంచ్, కార్పొరేటర్ నెలకు కనీసం ఒకసారి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యా బోధన, మౌలిక వసతులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు.రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 19 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా, 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 39 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడికి 30 మంది విద్యార్థులు ఉండాల్సి ఉన్నా ప్రస్తుతం 15 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. గతంలో టీచర్లు గ్రామాల్లోనే ఉండి విద్యార్థులతో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం విద్య కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యా కిట్లు, యూనిఫామ్‌లు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు.జిల్లా కలెక్టర్ బి .చంద్రశేఖర్ మాట్లాడుతూప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం గా విద్యా వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యను అందరికీ చేరువ చేసిన మహనీయులు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 98.47 శాతం ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ కూడా అందిస్తున్నదని వెల్లడించారు. జిల్లాలో 43 పీఎం శ్రీ పాఠశాలల్లో ల్యాబ్‌లు, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్‌లు, పుస్తకాలు వంటి సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నందున బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయని చెప్పారు. పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు దోహదం చేస్తున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ కోరారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎన్నో నిధులను కేటాయిస్తున్నదని, విద్యతో సమాజంలో మార్పు వస్తుందని, పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ లు, ల్యాబ్స్ ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ పున్నా జ్ఞానేశ్వరి,సర్పంచులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# పోక్సో కేసులో అరెస్ట్ కాకుండా నోటీసులా..?

## బండి భగీరథ్ వ్యవహారంలో న్యాయవాదులే ఆశ్చర్యం

అక్షర కలం/ ప్రత్యేక ప్రతినిధి:


GOVERNMENT OF TELANGANA STATE
(POLICE DEPARTMENT)

NOTICE

మైనర్‌పై అత్యాచారం ఆరోపణలు ఎదుర్కొంటున్న పోక్సో కేసు నిందితుడు బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయకుండా, నాలుగు రోజుల అనంతరం ఆయన నివాసానికి వెళ్లి విచారణకు హాజరు కావాలంటూ పోలీసులు నోటీసులు ఇవ్వడం తీవ్ర చర్చనీయాంశమైంది. ఈ వ్యవహారంపై న్యాయ నిపుణులు, క్రిమినల్ లాయర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.రేప్, మర్డర్, పోక్సో వంటి తీవ్రమైన నాన్-బెయిలబుల్ నేరాల్లో నిందితులు పారిపోకుండా తక్షణమే అరెస్ట్ చేయడం సాధారణ ప్రక్రియగా భావిస్తారు. అయితే ఈ కేసులో మాత్రం ఐదు రోజులైనా అరెస్ట్ జరగకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.ఇటీవల కరీంనగర్‌లో నిందితుడి ఇంటికి వెళ్లిన పోలీసులు, పోలీస్ స్టేషన్‌కు విచారణ కోసం రావాలంటూ నోటీసు అందజేయడం మరింత వివాదాస్పదమైంది. పోక్సో వంటి తీవ్రమైన కేసుల్లో ఈ తరహా నోటీసులు ఇవ్వడం చట్టపరంగా సరైన విధానమా అనే ప్రశ్నలు న్యాయవర్గాల్లో వినిపిస్తున్నాయి.సీనియర్ క్రిమినల్ న్యాయవాదుల అభిప్రాయం ప్రకారం, నాన్-బెయిలబుల్ కేసుల్లో ఇలాంటి విధానం అరుదైనదని, ఇది విచారణ ఆలస్యానికి దారితీసే అవకాశం ఉందని అంటున్నారు. పోక్సో చట్టం కింద నమోదైన కేసుల్లో బాధితురాలి రక్షణ, వేగవంతమైన దర్యాప్తు అత్యంత ముఖ్యమని వారు పేర్కొంటున్నారు.ఇక రాజకీయ వర్గాల్లో కూడా ఈ వ్యవహారం చర్చకు దారి తీసింది. నిందితుడిపై పోలీసులు చూపుతున్న వైఖరి వెనుక రాజకీయ ఒత్తిళ్లు ఉన్నాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# అధికార బలంతో అరాచకాలా.?

## బండి భగీరథ్‌ను వెంటనే అరెస్టు చేయాలి

## ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా డిమాండ్




అక్షరకలం నల్గొండ

మైనర్ బాలికపై లైంగిక దాడికి పాల్పడ్డ కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తక్షణమే అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఐద్వా జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు బుధవారం నల్లగొండలోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.? పోక్సో కేసు నమోదైనప్పటికీ, ప్రభుత్వం చర్యలు తీసుకోకుండా బండి సంజయ్ కుమారుడికి కొమ్ముకాస్తోందని ఆరోపించారు. తన కుమారుడిపై తీవ్రమైన ఆరోపణలు వస్తుంటే ఏ నైతిక విలువలతో బండి సంజయ్ మంత్రి పదవిలో కొనసాగుతున్నారని వారు ప్రశ్నించారు. తక్షణమే ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. గతంలో మహేంద్ర యూనివర్సిటీలో ర్యాగింగ్, డ్రగ్స్ వ్యవహారాల్లో భగీరథ్ పేరు వినిపించిందని, తండ్రి అండతోనే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. బాధిత మైనర్ బాలిక తల్లి స్వయంగా ఫిర్యాదు చేసినా పోలీసులు స్పందించకపోవడం దారుణమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ అనుచరుల నుండి బాధితురాలి కుటుంబానికి బెదిరింపులు వస్తున్నాయని, ప్రభుత్వం వారికి తక్షణమే రక్షణ కల్పించాలని కోరారు. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి ఇంట్లోనే చట్ట ఉల్లంఘనలు జరుగుతుంటే సమాజానికి ఇచ్చే సందేశం ఏమిటి? మతోన్మాదం, అల్లర్లు సృష్టించడమే బీజేపీ నైజమా అని ప్రశ్నించారు.?ఈ కేసులో సమగ్ర విచారణ జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, డీజీపీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కట్టె లింగస్వామి, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి మారుపాక కిరణ్, నవదీప్, స్పందన, శిరీష, కావ్య పాల్గొన్నారు.

# విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలోపాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

అక్షర కలం,(చౌటుప్పల్):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగడపల్లి లో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమం సందర్భంగా శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాన్ని సందర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి.పూర్ణకుంభంతో స్వాగతం పలికిన ఆలయ అర్చకులు ఆలయ పాలకవర్గం,మున్సిపల్ నాయకులు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,వైస్ చైర్మన్ కౌశిక వినయ్ కుమార్,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,భక్తులు,కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.



# గ్రామస్థాయిలో కళాశాల విద్య విస్తరణకు చర్యలు



అక్షరకలం, చండూరు

చండూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యా వారోత్సవాల మూడవ రోజు సందర్భంగా, ప్రిన్సిపాల్ డాక్టర్ ఘన్ శ్యామ్ అధ్యక్షతన 'విలేజ్ లెవెల్ అకాడమిక్ సపోర్ట్ కన్వేవ్' నిర్వహించారు. గ్రామీణ స్థాయి విద్యార్థులను ప్రభుత్వ కళాశాలల్లో చేరేలా ప్రోత్సహించడం మరియు వారి విద్యా ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా జరిగిన ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. విద్యార్థుల అభ్యాస సామర్థ్యాన్ని పెంచడం, ప్రాథమిక నైపుణ్యాల అభివృద్ధి, మరియు పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధనకై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా విస్తృతంగా చర్చించారు. విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో గ్రామస్థాయి ప్రతినిధులు, విద్యా సంస్థలు సమన్వయంతో పనిచేసినప్పుడే మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్ తో పాటు అధ్యాపకులు బాల సైదులు, పద్మజ, జ్యోతి, సునీత, సంధ్య, వెంకన్న పాల్గొన్నారు.


# రావిపహాడ్ గ్రామ బొడ్రాయి ప్రతిష్టా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

అక్షర కలం బీబీనగర్

బీబీనగర్ మండల రావిపహాడ్ తండ గ్రామ పంచాయతి లో బుధవారం జరిగిన బొడ్రాయి (ప్రతిష్టా) పండుగ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే



కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని, ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా నాయకులు పొటోల్ల శ్యామ్ గౌడ్, పార్టీ మండల అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి, గ్రామ సర్పంచ్ బాణోత్ శంకర్ నాయక్ ,బద్దం వాసుదేవ్ రెడ్డి, పాలకవర్గ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువకులు ప్రజలు పాల్గొన్నారు



# నేడు నల్గొండకు "నలుగురు" మంత్రుల రాక

## ధాన్యం సేకరణపై భారీ సమీక్ష

## ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో కీలక భేటీ

ఉమ్మడి నల్గొండ బ్యూరో అక్షరకలం

రబీ ధాన్యం సేకరణ లో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించడంతోపాటు, ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ పై సమీక్షించేందుకు గాను రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్ర శేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రులు గురువారం ఉదయం హైదరాబాద్ నుండి హెలికాప్టర్ ద్వారా బయలుదేరి ఉదయం 10 గంటల 40 నిమిషాలకు నల్గొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానం చేరుకుంటారని, అనంతరం 10 గంటల 45 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శిస్తారని తెలిపారు. అనంతరం ఉదయాదిత్య భవన్లో మధ్యాహ్నం 12 గంటల నుండి 2 గంటల వరకు ఉమ్మడి నల్గొండ జిల్లా ధాన్యం సేకరణ, నిర్వహణపై ఉమ్మడి నల్గొండ జిల్లా కలెక్టర్లు, ధాన్యం సేకరణకు సంబంధించిన అధికారులతో సమీక్ష నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

# బక్రీద్ సందర్భంగా ప్రత్యేక చర్యలు

## పశువుల అక్రమ రవాణాపై నిఘా

## రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టుల ఏర్పాటు

## ఘర్షణలు తలెత్తకుండా కఠిన చర్యలకు ఆదేశం

## అధికారులతో డిజిపి సివి ఆనంద్ వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్,

ఈ నెల 27వ తేదీన జరిగే బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను పూర్తిగా నిరోధించాలని పోలీస్ అధికారులను డిజిపి సివి ఆనంద్ ఆదేశించారు. అలాగే సోషల్ మీడియాలో పుకార్లు పుట్టించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. తెలంగాణలో బక్రీద్ పండుగను పురస్కరించుకుని శాంతిభద్రతల పరిరక్షణెళి లక్ష్యంగా పోలీస్ యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతోందని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు. బుధవారం ఆయన వివిధ శాఖల ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లా ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్‌మెంట్ స్పెషల్ సీఎస్ జయేష్ రంజన్, పశుసంవర్ధక శాఖ సెక్రటరీ కే. ఇలంబర్తి తదితరులతో కలిసి డీజీపీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీజీపీ సీవీ ఆనంద్ మాట్లాడారు. ముఖ్యమంత్రి స్థాయిలో జరిగిన చర్చలు, అనంతరం ఉప ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా సమావేశ నిర్ణయాల మేరకు నిర్ణయాలు తీసుకున్నారు. బక్రీద్ పండుగ ఇతర పండుగల కంటే అత్యంత సున్నితమైనదని, ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా రెండు వర్గాల మధ్య ఘర్షణలు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఇటీవల పశువుల అక్రమ రవాణా ఘటనలు వెలుగులోకి వచ్చిన నేపథ్యంలో, స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ అమలు కోసమే ఈ వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పశువుల రవాణా విషయంలో కౌ స్లాటర్ యాక్ట్-1977, ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్-1978, ప్రివెన్షన్ ఆఫ్ క్రూయల్టీ-1960 చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల్లో 52 అంతరాష్ట్ర చెక్ పోస్టులతో పాటు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 203 చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు డీజీపీ వెల్లడించారు. అనుమానాస్పద ప్రాంతాల్లో తనిఖీలను ముమ్మరం చేయాలని, ముఖ్యంగా రానున్న 15 రోజుల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో జరిగే పశువుల సంతలపై ప్రత్యేక నిఘా ఉంచాలని అధికారులకు దిశానిర్దేశర చేశారు. చెక్ పోస్టుల వద్ద పశువుల రవాణాకు సంబంధించిన 'ఫిట్ టు ట్రాన్స్‌పోర్టేషన్', 'ఫిట్ టు స్లాటర్' వంటి ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, పండుగ ముగిసే వరకు ఈ తనిఖీలు నిరంతరాయంగా కొనసాగాలని ఆదేశించారు.

# హనీ ట్రాప్ -- నమ్మకాన్ని ఆయుధంగా మార్చిన ఆధునిక మోసం

## డిజిటల్ యుగంలో పెరుగుతున్న ప్రమాదం

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 13:**

సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ మనిషి జీవితం సులభతరమవుతోంది. అయితే అదే సమయంలో నేరాల రూపాలు కూడా మారుతున్నాయి. ఒకప్పుడు మోసాలు ప్రత్యక్షంగా జరిగేవి. ఇప్పుడు సోషల్ మీడియా, మొబైల్ ఫోన్లు, ఆన్‌లైన్ పరిచయాల ద్వారా మానసికంగా వల వేసి మోసం చేసే ఘటనలు పెరుగుతున్నాయి. అలాంటి ప్రమాదకరమైన మోసాల్లో "హనీ ట్రాప్" ప్రధానంగా నిలుస్తోంది.

**హనీ ట్రాప్ అంటే ఏమిటి?**

"హనీ ట్రాప్" అనేది ప్రేమ, స్నేహం లేదా ఆకర్షణను ఉపయోగించి ఒక వ్యక్తిని మానసికంగా బంధించి, తరువాత అతని నుండి డబ్బు, రహస్య సమాచారం లేదా ఇతర ప్రయోజనాలు పొందే కుట్ర. మొదట సానుభూతి, ఆప్యాయత చూపించి నమ్మకం సంపాదిస్తారు. ఆ తరువాత అదే నమ్మకాన్ని బలహీనతగా మార్చి బెదిరింపులకు దిగుతారు.

**ఎలా వలలో పడేస్తారు?**

మోసగాళ్లు సాధారణంగా ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ లేదా ఫోన్ కాల్స్ ద్వారా పరిచయం అవుతారు. మొదట స్నేహపూర్వక సంభాషణలు చేస్తూ దగ్గరవుతారు. బాధలు పంచుకుంటారు, ప్రేమాభిమానాలు చూపిస్తారు. క్రమంగా వ్యక్తిగత వివరాలు, ఫోటోలు, వీడియోలు సేకరిస్తారు. తర్వాత వాటిని ఆధారంగా చేసుకుని డబ్బు డిమాండ్ చేయడం లేదా బ్లాక్‌మెయిల్ చేయడం ప్రారంభమవుతుంది.



**ఎందుకు పెరుగుతున్నాయి?**

సమాజంలో ఒంటరితనం, సోషల్ మీడియా మీద అధిక ఆధారపడటం, అపరిచితులపై త్వరగా నమ్మకం పెట్టుకోవడం వంటి కారణాలు హనీ ట్రాప్‌లకు దారితీస్తున్నాయి. ముఖ్యంగా ఒంటరిగా జీవించే వారు, వృద్ధులు, యువత ఎక్కువగా ఈ మోసాలకు బలవుతున్నారు.

**బాధితులపై ప్రభావం**

హనీ ట్రాప్ కేవలం ఆర్థిక నష్టం మాత్రమే కాదు. ఇది వ్యక్తిగత గౌరవాన్ని, కుటుంబ బంధాలను, మానసిక ప్రశాంతతను కూడా దెబ్బతీస్తుంది. చాలామంది అవమానం భయంతో బయటకు చెప్పుకోలేక మానసిక ఒత్తిడికి గురవుతున్నారు.

**ఎలా జాగ్రత్త పడాలి?**

సోషల్ మీడియాలో అపరిచితులతో అతిగా వ్యక్తిగతంగా మాట్లాడకూడదు. వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు పంపకూడదు. ఓటిపిలు, బ్యాంక్ వివరాలు ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదు. అనుమానాస్పదంగా డబ్బు అడిగితే వెంటనే అప్రమత్తం కావాలి. కుటుంబ సభ్యులు లేదా సైబర్ క్రైమ్ పోలీసులను సంప్రదించాలి.

**అవగాహనే రక్షణ**

హనీ ట్రాప్‌ల నుండి రక్షించుకునే ప్రధాన ఆయుధం అవగాహన, మోసగాళ్లు భావోద్వేగాలను ఉపయోగించి వల వేస్తారు. కాబట్టి ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, పరిచయాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి గానీ, దాని వలలో చిక్కుకోకూడదు.



**ముగింపు**

ప్రేమ, నమ్మకం, ఆప్యాయత వంటి భావాలను మోసానికి ఆయుధాలుగా మార్చడం హనీ ట్రాప్‌ల అత్యంత ప్రమాదకరమైన కోణం. సమాజంలో అవగాహన పెరిగితేనే ఇలాంటి మోసాలను అరికట్టగలం. వ్యక్తిగత జాగ్రత్త, కుటుంబ సహకారం, సైబర్ భద్రతపై అవగాహన -- ఇవే హనీ ట్రాప్‌లపై నిజమైన రక్షణ కవచాలు.

**అడ్వకేట్ రాజలింగు మోతె సఖ్యత ఫ్యామిలీ కౌన్సిలింగ్ అండ్ ఆర్బిట్రేషన్ సెంటర్**

# రైతులు ఆర్థికంగా ఎదిగేందుకు పీఎండిడికేవై దోహదం.

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

రైతులు వ్యవసాయ, అనుబంధ రంగాల్లో ఆర్థికంగా ఎదిగేందుకు పీఎండీడికేవై దోహదపడుతుందని పీఎంవో డైరెక్టర్ రేగు అన్నారు. ప్రధానమంత్రి ధన ధాన్య కృషి యోజన కార్యక్రమంలో భాగంగా పియంఓ డైరెక్టర్ రేగు, డైరెక్టరేట్ ఆఫ్ ఆయిల్ సీడ్ డెవలప్మెంట్ శ్రీకాంత్ బుధవారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో పర్యటించారు. క్షేత్రస్థాయి సందర్శనలో భాగంగా ఉండవల్లి మండలం మెన్నిపాడు గ్రామంలో, పైపాడు గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలు, వడ్డేపల్లి మండలం జిల్లేడు దిన్నే గ్రామంలో అంజీర, దానిమ్మ తోటలను సందర్శించి రైతులకు వివిధ సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానశాఖ అధికారి అక్బర్, డివిజనల్ ఉద్యాన అధికారులు రాజశేఖర్, ఇమ్రాన, మహేష్ , ,టీజీ ఆయిల్ఫేడ్ ఫీల్డ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 13:**





రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల, నమ్నూర్, రాపల్లి లలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుండి ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, అకాల వర్షాల కారణంగా ధాన్యం దెబ్బతినకుండా జిల్లాలో గుర్తించిన గోదాములలో నిల్వ చేసి కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించాలని తెలిపారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావుగా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని, కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకొచ్చే వరి ధాన్యం తప్పనిసరిగా నిబంధనల ప్రకారం శుభ్రపరచి, నాణ్యత ప్రమాణాలు పాటించేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయాలు రాకుండా, హమాలి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ట్రాక్టర్ల ద్వారా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఈసారి అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు

**అక్షర కలం, మంచిర్యాల జిల్లా ప్రతినిధి, మే 13:**





వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు తెలిపారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఛాంబర్ లో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా రవాణా శాఖ అధికారి గోపి, కార్మిక శాఖ సహాయ కమిషనర్ క్రాంతి, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రెసిడెంట్, సెక్టార్ 1, 2, 3, 4 లకు సంబంధించిన ట్రాన్స్ పోర్ట్ గుత్తేదారులతో వరి ధాన్యం కొనుగోలు, ధాన్యం తరలింపు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి రాములు మాట్లాడుతూ, రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఒకరోజులో కనీసం 6 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కనీసం 10 నుంచి 15 లారీల ధాన్యాన్ని ఒక రోజులో దిగుమతి చేసుకోవాలని, అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. వరి ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియ అనుసంధానంగా జరగాలని, రవాణా శాఖ ఆధ్వర్యంలో ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చడం జరుగుతుందని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం కొనుగోలు చేసిన ధాన్యం తరలిస్తున్న లారీలను అటవీ చెక్ పోస్ట్ ల వద్ద ఆపకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, లారీల డ్రైవర్లు, సిబ్బందికి రైస్ మిల్లుల వద్ద త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ లో నమోదు ప్రక్రియ త్వరగా చేపట్టాలని, కొనుగోలు చేసే సమయంలో తడిసిన ధాన్యాన్ని కేటాయించబడిన రైస్ మిల్లులకు మాత్రమే పంపించాలని, రైస్ మిల్లర్ల యజమానులు ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులకు సహకరించాలని తెలిపారు. అనంతరం లక్షెట్టిపేట మండలం గుల్లకోట, మిట్టపల్లి లలో గల శివ సాయి, శ్రీరామచంద్ర, శ్రీరామ రైస్ మిల్లులను జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి బ్రహ్మారావు, లక్షెట్టిపేట మండల తహశీల్దార్ దిలీప్ కుమార్ లతో కలిసి సందర్శించి రైస్ మిల్లు యజమానులకు పలు సూచనలు చేశారు. కేటాయించబడిన వరి ధాన్యం త్వరగా దిగుమతి చేసుకోవాలని, వరి ధాన్యం దిగుమతి విషయంలో ప్రభుత్వ నిబంధనలను పాటించాలని తెలిపారు. తదనంతరం కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని నిల్వ చేసేందుకు గాను గోదాముగా మార్చిన దండేపల్లి మండలం లింగాపూర్ లో గల రామ్ లక్ష్మణ్ డిఫాల్టర్ రైస్ మిల్ ను జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి, తహశీల్దార్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి తనిఖీ చేసి ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయబడి కేటాయించబడిన ధాన్యాన్ని త్వరితగతిన దిగుమతి చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఇంటింటి గణనలో ప్రతి ఇల్లు

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**



ధరూర్ మండలం మార్లబీడు గ్రామంలో బుధవారం కలెక్టర్ జనగణన హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లు మరియు సంబంధిత సిబ్బందితో నేరుగా మాట్లాడి పనితీరును సమీక్షించారు. ఎన్యుమరేటర్లు తమ పరిధిలోని బౌండరీలు, రోడ్లు, లైన్లు, ఇంటి నంబర్లపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. మ్యాపింగ్ ప్రక్రియలో చెరువులు, రహదారులు, దేవాలయాలు, చర్చిలు, పాఠశాలలు వంటి ప్రాంతాలను కూడా స్పష్టంగా గుర్తించాలని సూచించారు. పెన్సిల్‌తో డాటెడ్ లైన్లు ఉపయోగిస్తూ సరైన మ్యాప్ తయారు చేయాలని తెలిపారు. ఇంటి నంబర్లు సక్రమంగా మార్కింగ్ చేయాలని, ఒకే కప్పు కింద ఉన్న ఇళ్లకు కూడా స్పష్టమైన నంబరింగ్ విధానం పాటించాలని సూచించారు. ఎన్యుమరేటర్ లు తమ బ్లాక్ పరిధిలో ఇప్పటివరకు ఎన్ని ఇళ్లు కవర్ చేశారో, జనాభా అంచనాలు, మ్యాప్ పూర్తిస్థాయి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూపర్వైజర్లు, చార్జి అధికారులు క్రమం తప్పకుండా క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ ఎన్యుమరేటర్లకు అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ సిబ్బందిపై పూర్తిగా ఆధారపడకుండా ప్రతి ఎన్యుమరేటర్ తమ పరిధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మ్యాప్‌తీ పూర్తయిన వెంటనే దాన్ని పరిశీలించి భద్రపరచాలని, ప్రతి ఇంటికి మార్కర్‌తో నంబర్లు స్పష్టంగా వేయాలని ఆదేశించారు. గణన ప్రక్రియను అత్యంత బాధ్యతగా తీసుకొని ఖచ్చితమైన గణాంకాలు నమోదు చేయాలని, ఫీల్డ్ స్థాయిలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. ఈ పర్యటనలో తహసిల్దార్ నందిని, సూపర్వైజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఐకెపి ఉద్యోగులపై కలెక్టర్ చర్యలు.

## ఇద్దరు సస్పెన్షన్, ఒకరికి మెమో జారీ.

**అక్షర కలం జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి**

గద్వాల మండలం తెలుగోనుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణను పట్టించుకోని పలువురు ఐకెపి ఉద్యోగులపై జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చర్యలు తీసుకుంటూ ఆదేశాలు జారీ చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలుగోనుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అక్కడ నిర్వహణ లోపాలను గమనించారు. దాంతో వివోఏ అలివేలును, సిసి రంగన్నను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అలాగే ఏపీఎం దేవానందం కు మెమో జారీ చేశారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం ఎంతో సీరియస్ గా ఉందని, కొనుగోలు కేంద్రాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తూ రైతులను ఇబ్బంది పెట్టే ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హెచ్చరించారు.



# తల్లాడ మండలం బస్వపూర్ క్రాస్ రోడ్ లో వాహనాల తనిఖీలు

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**



బక్రీద్ పండుగ నేపథ్యంలో అక్రమ రవాణాను అరికట్టేందుకు తల్లాడ మండలం బస్వపూర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న వైరా సిఐ వెంకటప్రసాద్... తల్లాడ ఎస్సై...పశువుల అక్రమ రవాణాపై 24/7 నిఘా ఉంటుందన్నారు. పశువులను తరలించేటప్పుడు సరైన ధృవీకరణ పత్రాలు కలిగి ఉండటం తప్పనిసరన్నారు.



## “బహుజన స్వరం” బహుజనగళం”గ్రంథాలను ఆవిష్కరించిన ఇల్లెందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్.



**అక్షర కలం / ఇల్లందు.**

విద్యా వారోత్సవాల్లో భాగంగా ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లలో బుధవారం “బహుజన స్వరం బహుజన గళం” గ్రంథాలను ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ ఆవిష్కరించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అడ్మిషన్ పోస్టర్ల విడుదల చేసిన చైర్పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ మాట్లాడుతూవిద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలని అన్నారు. డిజిటల్ విద్యపై కలశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న “99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక”లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో మూడవ రోజు కార్యక్రమాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందులో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో పనిచేసిన డాక్టర్ గంజికుంట్ల రామారావు సంపాదకత్వంలో వెలువడిన “బహుజన స్వరం”, “బహుజన గళం” అనే రెండు గ్రంథాలను ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులు మరియు రచయితలు వెలువరించిన రచనలు ఈ ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే రచనా వ్యాసంగం అలవర్చుకోవడం అభినందనీయమని తెలిపారు. రచయితలు మరిన్ని పుస్తకాలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా రూపొందించిన కళాశాల అడ్మిషన్ పోస్టర్లను చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య అధ్యాపక బృందం కలిసి ఆవిష్కరించారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య మాట్లాడుతూ, ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకొని తమ భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. ప్రభాకర్ రావు, ఇల్లందు 20వ వార్డు కౌన్సిలర్ యం డి జాఫర్,డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరరావు డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ యం వెంకటేశ్వరరావు, డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత, టి సురేందర్, జి రామారావు, డి వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.

## జి జి హెచ్, నర్సింగ్ ఆఫీసర్ స్వరూపరానికి ప్రతిష్టాత్మక సేవా సృజన పురస్కారం..

**అక్షర కలం/ ఖమ్మం నగరం:**




ఖమ్మం జి జి హెచ్ లో నర్సింగ్ ఆఫీసర్ పనిచేస్తున్న ఏ. స్వరూపా రాణి కీ ప్రతిష్టాత్మక “సేవా సృజన పురస్కారం-2026” ప్రదానం చేశారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం-2026 పురస్కరించుకుని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ (టి ఎన్. ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో స్వరూప రాణి ఈ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేశారు.?వైద్య రంగంలో స్వరూప రాణి అందిస్తున్న అంకితభావంతో కూడిన సేవలు, వృత్తి పట్ల ఆమెకున్న నిబద్ధతను గుర్తించి అసోసియేషన్ అవార్డు ను అందజేశారు.”అవర్ నర్సెస్.. అవర్ ఫ్యూచర్.. ఎంపవర్డ్ నర్సెస్ సేవ్ లైవ్స్” అనే నినాదంతో జరిగిన ఈ 50వ వార్షికోత్సవ (గోల్డెన్ జూబ్లీ) వేడుకల్లో స్వరూప రాణి అవార్డును అందుకోవడం విశేషం.తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఆదిలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి శ్రీమతి స్వర్ణలత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి లలిత చేతుల మీదుగా స్వరూప రాణి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

**అభినందనలు వెల్లువ:-**

ఖమ్మం జిజిహెచ్ నర్సింగ్ ఆఫీసర్ స్వరూప రాణి కీ ప్రతిష్టాత్మక “సేవా సృజన పురస్కారం-2026” ప్రదానం చేయటం పట్ల పలువురు వైద్యులు అభినందించారు.వైద్య సేవా రంగంలో స్వరూప రాణి చేస్తున్న కృషి నర్సింగ్ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.స్వరూపా రాణి కీ అవార్డు రావడం పట్ల సహచర నర్సులు, సామాజిక కార్యకర్తలు అభినందించారు.ఈ సందర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ.. ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. భవిష్యత్తులో కూడా రోగులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సీఎం,ఆర్ఎఫ్, చెక్కులు అందజేత

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సిఫారసు మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన జవీ=ఖీ సీఎం,ఆర్ఎఫ్, చెక్కులను బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన శెట్టి ప్రవీణ్ కుమార్, ఇల్లెందు మండలం కట్టుగూడెం గ్రామానికి చెందిన



రామలింగాచారి లు అనారోగ్యం తో చికిత్స పొంది సీఎం,ఆర్ఎఫ్, ద్వారా ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ మేరకు మంజూరైన రూ. 1,08,000 ల విలువైన చెక్కులను ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ బాధితులకు అందజేశారు.

# ఆధ్యాత్మిక శోభితం.. ప్రతిష్ఠాపన మహోత్సవం

**- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**- ఆలయ అభివృద్ధికి రూ. 50 వేల విరాళం**

**- రామన్నపేటలో అట్టహాసంగా విగ్రహ ప్రతిష్ఠాపన**

**అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:**

ఖమ్మం : భక్తి మార్గం ద్వారానే మానసిక ప్రశాంతత సిద్ధిస్తుందని, ధార్మిక కార్యక్రమాలతో లోక కల్యాణం జరుగుతుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం కార్పొరేషన్ 60వ డివిజన్ పరిధిలోని రామన్నపేటలో బుధవారం అత్యంత వైభవంగా జరిగిన శ్రీ పెద్దమ్మ తల్లి, పోతురాజు, సింహ వాహన, ధ్వజస్తంభ ప్రతిష్ఠా మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా రూ. 50,000 విరాళాన్ని అందజేసి మంత్రి తన ఉదారతను





చాటుకున్నారు.

**- మంత్రికి ఘన స్వాగతం...**

ఆలయ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి పొంగులేటికి అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.

అనంతరం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు సమాజంలో ఐక్యతను పెంపొందిస్తాయని, గ్రామాల్లో సుఖశాంతులు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

**- శాస్త్రోక్తంగా ప్రతిష్ఠా పర్వం...**

మూడు రోజుల పాటు సాగిన ఈ ఉత్సవాలు బుధవారం నాటి ప్రధాన ఘట్టంతో ముగిశాయి. ఉదయం 9:24 గంటలకు సుముహూర్తాన వేద మంత్రోచ్చారణల మధ్య యంత్రస్థాపన, బింబస్థాపన నిర్వహించారు. పంచముఖి నాగేంద్రుడు, జంటనాగుల ప్రతిష్ఠాపన , నేత్రోన్మీలన, ప్రాణప్రతిష్ఠాపన వంటి కార్యక్రమాలను అర్చక బృందం శాస్త్రోక్తంగా పూర్తి చేశారు.

**- ముగిసిన ఉత్సవాలు...**

మంత్రి పర్యటనతో రామన్నపేటలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. ప్రతిష్ఠా కార్యక్రమాల అనంతరం పూర్ణాహుతి నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు వేలాదిగా పాల్గొన్నారు. ఈ వేడుకలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, ఆలయ కమిటీ సభ్యులు, రామన్నపేట పరిసర ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**తూకం వేసిన ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలి**

**-జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**

**జగిత్యాల మే 13 (అక్షర కలం)**

జిల్లాలోని సారంగాపూర్ మండల కేంద్రం, రేచ పెల్లి, లచ్చ నాయక్ తాండ మరియు నాగునూర్ గ్రామాల్లో పాక్స్, ఐకెపి, డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను బుధవారం ఆకస్మికంగా జిల్లా కలెక్టర్ బి.



సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలో మరియు జిల్లాలో అకాల వర్షాలు ఉన్నందున వారి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు కేంద్రాల నిర్వహకులు గన్ని సంచులు, టార్ఫలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు అవసరం మేరకు అందుబాటులో ఉంచుకొని పాడీని ప్రొటెక్ట్ చేయాలని అన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలు ఉన్నందున ఉరుములు మెరుపులతో కూడుకున్న వర్షాలు కురిస్తే రైతులు చెట్ల కింద, కరెంటు పోల్స్ వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అవగాహన కల్పించాలని అన్నారు. ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, డిఆర్.డి.ఒ. రఘువరన్, సారంగాపూర్ మండల తహసిల్దార్, సంబంధిత అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులు తోడ్పాటు అందించాలి : మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**హైదరాబాద్ : మే 13,( అక్షర కలం న్యూస్ ):**

విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమిష్టిగా కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమాల్లో విద్య వారోత్సవాలను పురస్కరించుకొని ధర్మపురి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్‌లు, కౌన్సిలర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో



నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. గ్రామ స్థాయిలో ప్రజాప్రతినిధులు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, విద్యార్థుల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపించాలని సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, డ్రాప్‌అవుట్‌ల నివారణ, పరిశుభ్రత, తాగునీరు, మరుగుదొడ్లు వంటి సదుపాయాల కల్పనపై సర్పంచ్‌లు ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రి కోరారు. గ్రామాల్లో విద్యాపై అవగాహన పెంచడం ద్వారా సమాజ అభివృద్ధికి బాటలు వేయవచ్చని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలు ఆదర్శంగా నిలవాలంటే ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు బాగుంటేనే రాష్ట్ర భవిష్యత్తు బలోపేతం అవుతుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రధాని పర్యటన ముగిసిన మరుసటి రోజే బండి సంజయ్ కుమారుడి కేసుపై ప్రభుత్వం ప్రత్యేక అధికారిని నియమించిందని తెలిపారు. సిట్ అధికారులు కేసు దర్యాప్తు చేస్తున్నారని చెప్పారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని బీఆర్ఎస్




నాయకులు వ్యాఖ్యానించడం దౌర్భాగ్యకరమని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కూడా బండి భగీరథపై మీడియాలో పలు కథనాలు వచ్చాయని, అప్పుడు ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. చట్టానికి ఎవరు అతీతులు కాదని, పోలీసులు చట్టపరంగా తమ విధులు నిర్వర్తిస్తున్నారని మంత్రి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తాం

**రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**మందమర్రి, మే 13 అక్షర కలం:**

ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం మండలంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో టామ్ కామ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ



అధికారి రవికృష్ణ, మండల తహశీల్దార్ సతీష్ కుమార్, టామ్ కామ్ సంస్థ మేనేజర్ అనిల్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, సరైన విద్య, నైపుణ్యత కలిగిన వారికి విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సరైన అర్హత కలిగిన వారికి ఆయా దేశాల భాష నేర్పించి ఉపాధి కల్పించడంలో టామ్ కామ్ సంస్థ మంచి పని చేస్తుందని తెలిపారు. జర్మనీ, జపాన్, ఇజ్రాయిల్ దేశాలతో పాటు గ్రీస్, యూరోప్ వంటి దేశాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, నైపుణ్యత, అనుభవం కలిగిన వారి కొరకు ఆయా దేశాలు సంప్రదిస్తున్నాయని తెలిపారు. అర్హత, నైపుణ్యత గల వారికి ఆయా దేశాలలో వారానికి 35 గంటల పని ఉంటుందని, దాదాపు 2 లక్షల రూపాయల వరకు వేతనం వస్తుందని తెలిపారు. ఈ క్రమంలో యువతకు ఉపాధి కల్పించడంలో మందమర్రి ప్రాంతంలో శిక్షణ కేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందని, జూన్ 10వ తేదీ నుండి ఉదయం 4 గంటలు, సాయంత్రం 4 గంటలు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి అనేక రంగాలలో నైపుణ్యత గల అభ్యర్థుల కోసం అవకాశాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మండలం నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళ్లాలని, చిత్తశుద్ధితో పనిచేసి డబ్బులు సంపాదించుకోవాలని, తమతో పాటు మరింత మంది అభివృద్ధి చెందే అవకాశం కల్పించి చేయూత అందించాలని తెలిపారు. మనం కష్టపడి సంపాదించి ఖర్చు పెడితే గౌరవం ఉంటుందని, కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవచ్చని తెలిపారు. పారిశ్రామిక శిక్షణా సంస్థ, సింగరేణి సంస్థల ద్వారా అనేక మంది శిక్షణ పొంది, అప్రెంటిస్ పూర్తి చేసి అనుభవం పొందుతున్నారని, ఏకాగ్రతతో విదేశీ భాషను నేర్చుకొని విదేశాలలో పనిచేసే అవకాశం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో ఉన్న అవసరాలకు అనుగుణంగా అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, యువత తమ వివరాలను నమోదు చేసుకొని శిక్షణ పొందాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో పనిచేస్తున్న దేశ పౌరులతో మాట్లాడినప్పుడు తాను చేసే పనికి, వచ్చే జీతానికి సంతోషంగా ఉందని, తమ కుటు ంబాన్ని సంతోషంగా చూసుకుంటున్నామని తెలిపినట్లు వివరించారు.

# ఉన్నత ప్రమాణాలతో , వినూత్న ప్రణాళికలతో మీ ముందుకు వస్తున్నాం

## శ్రీ బి బి ఆర్ జెనిత్ హైస్కూల్ చైర్మన్ మర్వెల్లి అడివప్ప వెల్లడి..

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..






ఉన్నత ప్రమాణాలతో,వినూత్న ఆలోచనలు,ప్రణాళికలతో స్కూల్ ప్రారంభిస్తున్నామని అన్ని స్కూళ్లకు భిన్నంగా ఆలోచించి విద్యార్థులకు వినూత్న రీతిలో పాఠ్యాంశాలతో పాటు స్కిల్ డెవలప్మెంట్,రోబోటిక్స్,ఏఐ, క్రీడా పరమైన అంశాలలో విద్యార్థులను తీర్చిదిద్దే విధంగా సమర్థవంతమైన, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఈ సంవత్సరం మీ ముందుకు వస్తున్నామని శ్రీ బి బి ఆర్ జెనిత్ హైస్కూల్ చైర్మన్ మర్వెల్లి అడివప్ప తెలిపారు. కొండాపూర్ మండలం సంగారెడ్డికి సమీపంలో పెప్సీకంపెనీ పక్కన రాఘవేంద్ర కాలనీలో బుధవారం పూజా కార్యక్రమాలు నిర్వహించి స్కూల్ ని ఘనంగా ప్రారంభించారు.నర్సరీ నుండి 5వ తరగతి వరకు సిబిఎస్సి క్యారీకులం అలాగే 6,7 తరగతుల వారికి ఐఐటి ఫౌండేషన్ క్లాసులు నిర్వహిస్తున్నామని తెలిపారు.విశాలమైన తరగతి గదులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు చదువుకునేలా స్కూల్ భవనాన్ని రూపొందించామని చదువుతోపాటు సువిశాల క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేశామని,మానసిక ఉల్లాసానికి క్రీడలు కూడా ముఖ్యమని ఆయన తెలిపారు. సంగారెడ్డి తో పాటు పరిసర ప్రాంతాలకు బస్సు సౌకర్యం కలదని తెలిపారు. కావున ఈ సంవత్సరం ప్రారంభిస్తున్న మా స్కూల్ ని ఆదరించాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బొబ్బిలిగామ బసవరాజ్, స్కూల్ సిబ్బంది స్నేహితులు బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గీతంలో పాఠశాల విద్యార్థుల కోసం

# యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్

సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని వెంచర్ డెవలప్ మెంట్ సెంటర్ (వీడీసీ) 8 నుంచి 12వ తరగతి విద్యార్థుల కోసం మూడు రోజుల యంగ్ ఎంటర్ ప్రెన్యూర్స్ ప్రోగ్రామ్ (వైఎల్పీ) స్టార్టప్ బూట్ క్యాంపును నిర్వహించనుంది. ఈ కార్యక్రమం అనుభవపూర్వక, కార్యాచరణ-ఆధారిత అభ్యాసం ద్వారా యువ అభ్యాసకులలో వ్యవస్థాపక ఆలోచనా విధానం, సృజనాత్మకత, నాయకత్వం, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఇందులో పాల్గొనేవారు ఆరు వేల రూపాయలతో పాటు జీఎస్టీని కూడా చెల్లించాల్సి ఉంటుంది.వైఎల్పీ ఒక ప్రాక్టికల్, పూర్తిగా లీనమయ్యే బ్యూట్ క్యాంపు. ఇది విద్యార్థులకు అవకాశాలను గుర్తించడం, వినూత్న ఆలోచనలను అభివృద్ధి చేయడం, స్టార్టప్ వ్యవస్థాపకుల వలె పరిష్కారాలను కనుగొనడంలో సహాయపడటం ద్వారా, వారికి వ్యవస్థాపకత యొక్క ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తుంది. సాంప్రదాయ తరగతి గది అభ్యాసానికి భిన్నంగా, ఈ కార్యక్రమం బృంద ఆధారితమైన, ముఖాముఖిగా కొనసాగి, ఆచరణాత్మక అనుభవంపై దృష్టి పెడుతుంది.వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి ప్రపంచంలో వ్యవస్థాపక నైపుణ్యాల ప్రాముఖ్యతను చాటిచెబుతూ, భవిష్యత్ విజయానికి విమర్శనాత్మక ఆలోచన, సృజనాత్మకత, భావప్రకటన, దృఢత్వం, ఆవిష్కరణ వంటి లక్షణాలు అత్యవసరం అయ్యాయని నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు ప్రారంభ దశలోనే ఆయా నైపుణ్యాలను సమకూర్చి, వారిని ఆత్మవిశ్వాసం కలిగిన నాయకులుగా, మార్పు తీసుకువచ్చే వారిగా తీర్చిదిద్దేలా రూపొందించారు.ఈ మూడు రోజుల బ్యూట్ క్యాంపులో వ్యవస్థాపక మనస్తత్వం, అవకాశాలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, వ్యాపార నమూనాలు, వినియోగదారులను అర్థం చేసుకోవడం, స్టార్టప్ ఆలోచనను అభివృద్ధి చేయడం, కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, పిచింగ్ టెక్నిక్ లను వివరించే ఒక క్రమబద్ధమైన పాఠ్యప్రణాళికతో సాగనుంది.తొలి రోజున, విద్యార్థులు వ్యవస్థాపక మనస్తత్వం, వాస్తవ ప్రపంచ సమస్యలను గుర్తించడం, డిజైన్ థింకింగ్, బృంద ఏర్పాటు, ఆలోచనల మథనం వంటి అంశాలపై జరిగే సెషన్ల ద్వారా 'వ్యవస్థాపకుడిగా యోచించడం' నేర్చుకుంటారు. 'మీ ఆలోచనను రూపొందించుకోండి' శీర్షికన జరిగే రెండవ రోజు సెషన్, వ్యాపార నమూనాలను అర్థం చేసుకోవడం, వినియోగదారుల అవసరాలు, స్టార్టప్ ఆలోచనలను మెరుగుపరచడం, ఒక సరళమైన స్టార్టప్ కాన్వాస్ ను అభివృద్ధి చేయడంపై దృష్టి సారిస్తుంది. ఇక మూడవ రోజు, 'ఆత్మవిశ్వాసంతో ఏర్పాటు చేయండి' అనే కార్యక్రమంలో పాల్గొనేవారికి కథ చెప్పడం, ప్రజెంటేషన్ నైపుణ్యాలు, ప్రశ్నలను ఎదుర్కోవడం, 'షార్క్ ట్యాంక్'-శైలి పిచ్ సెషన్లో ఒక ప్యానెల్ ముందు తమ స్టార్టప్ ఆలోచనలను ప్రదర్శించడం వంటి అంశాలలో శిక్షణ ఇస్తారు.ఈ కార్యక్రమం ముగిసేనాటికి, ఇందులో పాల్గొనేవారు వ్యవస్థాపక మనస్తత్వం, మెరుగైన విమర్శనాత్మక ఆలోచనా సామర్థ్యాలు, జట్టు కృషి, సహకార నైపుణ్యాలు, బహిరంగ ప్రసంగంలో ఆత్మవిశ్వాసం, ఇంకా బూట్ క్యాంప్ సమయంలో అభివృద్ధి చేసిన ఒక క్రమబద్ధమైన స్టార్టప్ ఆలోచనను పొందుతారు. అలాగే దీనిని విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులు గీతం వీడీసీని నుంచి ఒక ధ్రువీకరణ పత్రాన్ని కూడా అందుకుంటారు.స్టార్టప్ లు, ఆవిష్కరణలు, వ్యాపారం, సృజనాత్మక సమస్య పరిష్కారం, నాయకత్వం, భావప్రకటనా నైపుణ్యాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపకరిస్తుంది. అంతే కాకుండా, ఇది యువ అభ్యాసకులకు విశ్వవిద్యాలయ ప్రాంగణ జీవితంపై విలువైన అవగాహనను, గీతం వీడీసీతో అనుబంధం ఉన్న నిపుణుల నుంచి మార్గదర్శకత్వాన్ని అందిస్తుంది. మరిన్ని వివరాల కోసం వీడీసీ ఉప సంచాలకుడు మహేష్ వారియర్ ం91 9036217587ను, లేదా ఎఋుతీఅవతీఏస్త్రఋుఎ.వఋఱ కు ఈ-మెయిల్ చేయడం ద్వారా గానీ సంప్రదించవచ్చు.

# సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియాతో వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తే కోరుకునేది లేదు

అక్షర కలం సిద్దిపేట మే 13:



సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై సోషల్ మీడియా వేదికగా చేసుకొని అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న నంగునూరు మండలానికి చెందిన టిఆర్ఎస్ నాయకుడు ఎడ్ల సోమిరెడ్డి పై నంగునూర్ ఏఎంసి మార్కెట్ కమిటీ బృందం మరియు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దిపేట రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాపోల్ రాజ్ బహదూర్ రెడ్డి, కర్ణకంటి రవీంద్ర చారి, ఏఎంసి వైస్ చైర్మన్ సాధుల పవన్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్లు ఎండి ఇమ్రాన్, తిప్పని రాజేశ్వర్, రంగు అశోక్, జీవన్ నాయక్, కొమ్మరాజుల ఐలయ్య, పిడిశెట్టి ప్రభాకర్, శ్యామ్ రెడ్డి, సంతోష్ రెడ్డి పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ప్రక్రియ వేగ వంతం చెయ్యాలి

## రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, మిల్లులో దిగుమతిలో జాప్యం జరగకుండా అధికారులు పనిచేయాలి..

### జిల్లా కలెక్టర్ కె హైమావతి



అక్షర కలం సిద్దిపేట మే 13:

ప్రభుత్వ కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగ వంతం చెయ్యాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి అధికారులను ఆదేశించారు.బుధవారం సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి, సంగునూరు మండలం ముంద్రాయి గ్రామాల్లో వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ధాన్యం కొనుగోలు సజావుగా జరుగుతుందని ఏఎంసి లలో మాత్రమే మక్కల కొనుగోలు సైతం వేగంగా కొనసాగుతుందని తెలిపారు.తేమ శాతం వచ్చి లిఫ్ట్ చెయ్యడానికి తయారుగా ఉన్న ధాన్యాన్ని లారీలు వచ్చే వరకు ఆగకుండా స్థానికంగా అందుబాటులో ఉన్న ట్రాక్టర్ ఇతరత్ర వాహనాలలో ధాన్యాన్ని నింపి మిల్లులకు తరలించాలని ఆదేశించారు.అన్ని కేంద్రాల్లో మౌలిక వసతులు టెంట్, కుండలో తాగునీరు, తాలు తీసే యంత్రాలు, వేయింగ్ మిషన్స్, టార్పాలిన్ కవర్లు, సుతిల్ దారాలు, గన్ని బ్యాగులు ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు.అన్ని సెంటర్ లలో రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా, మిల్లులో దిగుమతిలో జాప్యం జరగకుండా అధికారులు పనిచేయాలని ఆదేశించారు.

# నేడు పాలేరు ధాన్యం కొనుగోలు కేంద్రానికి మంత్రులు పొంగులేటి, ఉత్తమ్ రాక..

అక్షర కలం/ ఖమ్మం ప్రతినిధి:



పాలేరు : పాలేరు నియోజకవర్గ పరిధిలోని పాలేరు గ్రామంలో ఇటీవల ప్రారంభించిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం సందర్శించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఒక ప్రకటనలో వివరాలను వెల్లడించారు. నేడు గురువారం మధ్యాహ్నం రెండు గంటలకు మంత్రులు నేరుగా కొనుగోలు కేంద్రానికి చేరుకుంటారన్నారు. రైతుల నుంచి ధాన్యం సేకరణ ఏ విధంగా జరుగుతోంది? మద్దతు ధర అమలులో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా? అన్న అంశాలను మంత్రులు స్వయంగా అడిగి తెలుసుకుంటారని చెప్పారు. ముఖ్యంగా తూకంలో పారదర్శకత, గోనె సంచుల లభ్యత, సేకరించిన ధాన్యం మిల్లులకు తరలింపు వంటి ప్రక్రియలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, , రైతు సోదరులు, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనాలని దయాకర్ రెడ్డి కోరారు.

# ప్రమాదంలో గాయపడిన హనుమాన్ స్వాములను పరామర్శించిన కాంగ్రెస్ ఇంచార్జ్ పూజల హరికృష్ణ



అక్షర కలం సిద్దిపేట మే 13:

భద్రాచలం నుండి విజయవాడకు హనుమాల విరమణ కోసం వెళ్తున్న సందర్భంగా ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురైై సిద్దిపేట పట్టణంలోని సురక్ష హాస్పిటల్లో చికిత్స పొందుతున్న సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం అప్పలాయ చెరువు మరియు నర్మెట గ్రామాలకు చెందిన హనుమాన్ స్వాములను సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజలహరికృష్ణపరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని వారికి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకొని సురక్షితంగా తమ గ్రామాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రమాదంలో గాయపడిన భక్తులకు అవసరమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని సంబంధిత వైద్యులను కోరారు.పూజల హరికృష్ణ మాట్లాడుతూ భక్తుల ప్రాణ భద్రత అత్యంత ముఖ్యమని, ప్రయాణాల సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. భక్తులు త్వరగా కోలుకొని సాధారణ జీవితానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలీముద్దీన్ అహ్మద్, దాస అంజన్న, మార్క సతీష్, రాజబాహదూర్ రెడ్డి, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, ఏఎంసి వైస్ చైర్మన్ బస్సా రాజశేఖర్, ఏఎంసి వైస్ చైర్మన్ సాధుల పవన్ కుమార్, ఏఎంసి డైరెక్టర్లు ఎండి ఇమ్రాన్, తిప్పని రాజేష్, పిడిశెట్టి ప్రభాకర్, జీవన్ నాయక్, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు మార్కెట్ యార్డ్, రెపల్లెవాడ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్ అంకిత్.

అక్షకలం / ఇల్లందు.

ఇల్లందు మండలంలోని ఇల్లందు, రేపల్లె వాడ మార్కెట్ యార్డ్ కొనుగోలు కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ అంకిత్ ఆకస్మికంగా పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సరుకు ఉత్పత్తి, నిలువ,రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అధికారులను కలెక్టర్ ఆరాతీశారు. కొనుగోలు కేంద్రాల వద్ద గన్నిబ్యాగ్స్,ట్రాన్స్ పోర్ట్, హమాలి సమస్యలపై ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు కలెక్టర్ దృష్టికి తీసుకవెళ్లారు. పరిశీలనలో భాగంగా కొనుగోలు కేంద్రాల వద్ద ఎదురవుతున్న ప్రధాన సమస్యలపై అధికారులను ఆరా తీశారు. త్వరితగతిన కొనుగోలు కేంద్రాలకు సమిపంలో ఉన్న పంక్షన్ హాల్స్,ప్రభుత్వ సంబంధిత నిలయాలు,గిరిజన భవన్ వంటివి చూసి సరుకును తరలించాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. అనంతరం మార్కెట్ యార్డ్ గిడ్డంగులలో మక్కల నిలువను,అకాల వర్షాలతో తడిచిన మక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ప్రధానంగా ఎదుర్కొంటున్న గన్ని బ్యాగ్స్,హమాలి, ట్రాన్స్ పోర్ట్ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్ళగా, త్వరితగతిన సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట ఇల్లందు సొసైటి చైర్మెన్ మెట్ల క్రిష్ణ, రెపల్లెవాడ సర్పంచ్ బానోత్ శారద, స్థానిక ఎంపీడీవో కే.దస్సింగ్, ఎమ్మార్వో సూర్యనారాయణ, అగ్రికల్చర్ ఏడి, ఏవో తదితరులు పాల్గొన్నారు.





# నా జీవితం జగిత్యాల ప్రజలకు తెరిచిన పుస్తకం అని ధర్మదీక్ష అనేది ఒక రాజకీయ డ్రామా.... జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

జగిత్యాల మే 13 (అక్షర కలం)

జగిత్యాల బిజెపి నాయకులు ధర్మదీక్ష అని పెట్టి జగిత్యాల ప్రజలను మోసం చేసే కుట్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయంతో జగిత్యాల బీద మధ్యతరగతి ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు సీట్లు కేటాయింపు తర్వాత ఇతరుల పిల్లలకు సీట్లు కేటాయిస్తారు అన్నారు. అవసరమైన నవోదయ పాఠశాల మాత్రం కోరుట్ల లో ఏర్పాటు చేశారు. తెలంగాణ ప్రభుత్వం ద్వారా ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ తెలంగాణ పబ్లిక్ స్కూల్ జగిత్యాల లో ఏర్పాటుతో జగిత్యాల జిల్లా ప్రజల పిల్లలకు లాభం జరుగుతుంది. కేంద్రీయ విద్యాలయం పేరుపై ధర్మదీక్ష వట్టి నాటకం అని అన్నారు ఎంపీ అరవింద్ తో కలిసి ఎన్.హెచ్. 61 రహదారులు బ్రిడ్జిలు,బోర్నపల్లి జగన్నాథ్ పూర్ బ్రిడ్జి, అనంతారం ధర్మపురి బ్రిడ్జి నిధులు అంశాలపై మరియు బోర్న పెల్లి జగన్నాథ్ బ్రిడ్జిపై కేంద్ర



మంత్రులను కలిసిన ఇప్పటివరకు వారి నుండి ఎలాంటి సమాధానం రాలేదని గుర్తు చేశారు.జగిత్యాల ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. రాజకీయాల్లో కొన్నిసార్లు అనివార్య కారణాలవల్ల స్థలం కేటాయింపులో ఆలస్యం అవుతుందని, దానికి ధర్నాలు చేయడం తగదని కోరారు.విద్య పట్ల పరితపించే ఎంపీ తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వాన్ని 21 వేల కోట్లు విద్యాభివృద్ధికి నిధులు ఇవ్వాలని కోరారని ఆ నిధుల గురించి కేంద్ర మంత్రులతో మాట్లాడాలని చలిగాల్ కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ఇరిగేషన్ మంత్రి తో కూడా చొరవ తీసుకొని మాట్లాడాలని అందులో తప్పేముందని ప్రశ్నించారు. జిల్లా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఇరిగేషన్ శాఖ మంత్రి తో మాట్లాడారని,స్థలం కేటాయిస్తారని ఆశాభావం ఉందని వ్యక్తం చేశారు.నా జీవితం జగిత్యాల ప్రజలకు తెరిచిన పుస్తకం అని ధర్మదీక్ష అనేది ఒక రాజకీయ డ్రామా అని ఇప్పటికీ చలిగల్లో విద్యాసంస్థల ఏర్పాటుకు కట్టుబడి ఉన్నానని అన్నారు. చలిగల్లో ఇరిగేషన్ శాఖ మంత్రి స్థలం కేటాయించని పక్షంలో జగిత్యాలకు దగ్గరలో హనుమాజీపేట్ అంతర్గాం టి ఆర్ నగర్ లో స్థల పరిశీలన చేశామని స్థలం సిద్ధంగా ఉందని జగిత్యాల నియోజకవర్గం లో విద్యా సంస్థల ఏర్పాటుకు నా వంతుగా కృషి చేస్తున్నానని అన్నారు. జగిత్యాల ప్రజలు ఆలోచన చేయాలని కావాలని తనపై బురదల్లే ప్రయత్నాలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజంగి నందయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ సమీండ్ల వాణి శ్రీనివాస్, ఎయంసి ఛైర్మెన్ గడ్డం నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,మాజీ ఎయంసి ఛైర్మెన్ దామోదర్ రావు, పిసిసి సెక్రటరీ బండ శంకర్, కో ఆప్షన్ సభ్యులు గట్టు సతీష్ నాయకులు అడువల లక్ష్మణ్ పెండెం రాములు బాల ముకుందం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీరం రాజేష్,సర్పంచ్ సొల్లు సురేందర్ శాంతపూ రావు, మహేశ్వర్ రావు , లు దుమాల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# నీట్ పేపర్ లీక్ దేశ విద్యా వ్యవస్థకు మచ్చ

**బాధ్యులను వదిలిపెట్టొద్దు.. కఠిన శిక్షలు విధించాలి**

**విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారు : బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రభాకర్**



**మహబూబ్‌నగర్, మే 13 (అక్షరకలం):**

దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనపై బీసీ మేధావుల సంఘం ప్రధాన కార్యదర్శి ఎన్. ప్రభాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పోటీ పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి, పేపర్ లీకేజీలు వరుసగా చోటు చేసుకుంటున్నాయని ఆయన మండిపడ్డారు. దేశ యువత భవిష్యత్తును నిర్ణయించే పరీక్షలను సక్రమంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నీట్ మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న అనేక పోటీ పరీక్షల్లో ప్రశ్నాపత్రాల లీకులు చోటు చేసుకోవడం విద్యా వ్యవస్థపై ప్రజల్లో నమ్మకాన్ని దెబ్బతీస్తోందన్నారు. లక్షలాది మంది విద్యార్థులు రాత్రింబగళ్లు శ్రమించి పరీక్షలకు సిద్ధమవుతుంటే, కొందరు అక్రమ మార్గాల్లో పేపర్లు లీక్ చేసి వారి భవిష్యత్తుతో ఆటలాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీక్ వ్యవహారంలో పాల్గొన్న అసలు నిందితులను వెంటనే గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లీకేజీలకు సహకరించిన అధికారులు, మధ్యవర్తులు, రాజకీయ అండదండలు ఉన్న వారిని సైతం వదిలిపెట్టకుండా చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరారు. ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులందరినీ ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆశలు, తల్లిదండ్రుల నమ్మకాన్ని ఛిద్రము చేసే ఈ తరహా ఘటనలు దేశ భవిష్యత్తుకే ప్రమాదకరమని పేర్కొన్నారు. పోటీ పరీక్షల నిర్వహణలో పారదర్శకత, భద్రత పెంచాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన వ్యవస్థను అమలు చేయాలని సూచించారు.

**"మా కష్టం వృథా అవుతోంది"**

ఈ సందర్భంగా బీసీ విద్యార్థినులు అనురాధ, శ్రీవాణి, పూజితతో పాటు విద్యార్థి రాఘవేందర్ మాట్లాడారు. కోట్లాది ఆశలతో నీట్ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు పేపర్ లీక్ ఘటన తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. నెలల తరబడి శ్రమించి పరీక్షలు రాస్తే, చివరికి లీకేజీల కారణంగా తమ భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్ష కేంద్రాలకు ఐదు లేదా పది నిమిషాలు ఆలస్యంగా వచ్చిన విద్యార్థులను పరీక్ష రాయనివ్వకుండా కఠిన నిబంధనలు అమలు చేసే ప్రభుత్వం, పేపర్ లీక్‌ల విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయమని విమర్శించారు. ప్రభుత్వానికి ఒక నీతి, విద్యార్థులకు మరో నీతి ఉండకూడదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని పరీక్షల నిర్వహణలో పారదర్శకత తీసుకురావాలని, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా కఠిన చర్యలు చేపట్టాలని వారు కోరారు.

# దరఖాస్తులకు ఆహ్వానం

**జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ.......**

**మెదక్/ కొల్చారం మే 13 (అక్షర కలం):-**



మెదక్ జిల్లా యందు గిరిజన విద్యార్థిని విద్యార్థుల తల్లి తండ్రులకు తెలియజేయునది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ బేగంపేట, రామంతపూర్ లో 2026 - 27 విద్యా సంవత్సరంలో 1వ తరగా ఇశీగ్లీష్ మీడియంలో 6 గురికి (బాలురు3, బాలికలు3) విద్యార్థిని విద్యార్థుల ప్రవేశము కొరకు దరఖాస్తులు ఆహ్వానించినైనది. విద్యార్థిని విద్యార్థులు తేది 01-06-2019 నుండి 31-05-2020 లోపు జన్మించిన వారై ఉండవలెను. ఆసక్తి గల వారు పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తు ఫారము నింపి రెండు ఫోటో లతో పాటు సంబందిత తహసిల్దార్ చే దృవీకరించబడిన మీ సేవ నుండి పొందిన కులము , 01-04-2026 ర్వాత తీసుకున్న ఆదాయము, నివాస దృవీకరణ సర్టిఫికేట్ ,విద్యార్థి పుట్టిన తేది ధ్రువీకరణ పత్రముతో పాటు తల్లి తండ్రుల యొక్క సంవత్సర ఆదాయము గ్రామ పరిదిలో రూ. 1,50,000/- పట్టణ పరిదిలో రూ. 2,00,000/- మించి ఉండరాదు. ఒరిజినల్ దృవీకరణ పత్రములు తపరచవలయును. దరఖాస్తులను ఫారములు ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్, 2వ అంతస్తు, రూమ్ నెం. ఎస్ 17 లో గల జిల్లా గిరిజ భివృద్ధి అధికారి కార్యాలయము, మెదక్ జిల్లా నుండి కార్యాలయపు పని వేళలో ఉచితంగా పొందగల దరఖాస్తులను తేది:-18-05-2026 సాయంత్రం 5.00 గంటల వరకు జిల్లా గిరిజన అభివృద్ధి అధికా ర్యాలయములో స్వీకరించబడును. అదే విదంగా తేది :22-05-2026 రోజున ఉదయం 11:00 గంటల ల్లా కలెక్టర్ మెదక్ గారి ఆధ్వర్యంలో లాటరీ పద్ధతి ద్వారా విద్యార్థుల తల్లి తండ్రుల సమక్షములో ఎంపిక కమిటి ఆధ్వర్యంలో డ్రా తీసి ఎంపిక చేయబడును. కావున ఈ అవకాశామును విద్యార్థిని విద్యార్థ తండ్రులు సద్వినియోగం చేసుకోగలరని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ తెలిపారు.

# మహిళల ఆర్థిక స్వావలంబనకు కుట్టు మిషన్ శిక్షణలు దోహదం

**సంగారెడ్డి ప్రతినిధి,అక్షరకలం..**



మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మిషన్ శక్తి -- బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమంలో భాగంగా నారాయణఖేడ్‌లోని కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంలో శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం మరియు హెల్ప్‌లైన్ నంబర్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ మాట్లాడుతూ మహిళా సాధికారత కేంద్రం ద్వారా నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలు మహిళల జీవనోపాధి అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నాయని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగేందుకు ఇటువంటి వృత్తి శిక్షణలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవ రెడ్డి మాట్లాడుతూ "బేటీ బచావో బేటీ పడావో" కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణ కేంద్రాలు మహిళలకు ఆర్థిక స్వావలంబన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.

# వేగంగా ధాన్యం కొనుగోలు జరగాలి....

**- జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్....**

**మెదక్/ కొల్చారం మే 13(అక్షర కలం):-**





జిల్లాలో వేగంగా ధాన్యం కొనుగోలు జరగాలని కలెక్టర్ అధికారం సూచించారు. పాపన్నపేట్ మండలంలోని కుర్తివాడ గ్రామంలోని ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఎస్ఓ డి ఎం సి ఎస్ ఓ గారితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. స్థానిక హమాలీలను 100 శాతంవినియోగించుకోవాలని , ఎక్కడా హమాలీల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లోనే నాణ్యత పరిశీలన అనంతరం రైతులకు వెంటనే రశీదులు ఇవ్వాలని, రైస్ మిల్లుల వద్ద ఎలాంటి కోతలు ఉండకూడదని ఆదేశించారు. పంట రవాణా కోసం ఖాళీగా ఉన్న అన్ని వాహనాలు, ట్రాక్టర్లు, డీసీఎంలను పూర్తిస్థాయిలో వినియోగించాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. తడిసిన ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి నిత్యానంద, నిర్వాహకులు పాల్గొన్నారు.

# పేదల వైద్యానికి పెద్దపీట

**మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రి రూపురేఖలు మారుస్తాం**

**ఆరు నెలల్లో గణనీయమైన అభివృద్ధి -- ప్రతి నెలా సమీక్ష సమావేశాలు**

**ప్రసూతి తల్లులకు మెరుగైన సేవలు.. ఉచిత వైద్యానికి ఆరోగ్య కార్డులు**





**మహబూబ్ నగర్. మే 13.అక్షర కలం ;**

మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నిర్వహించిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఆసుపత్రి పరిస్థితులు, వైద్య సేవలు, సదుపాయాలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాతో కలిసి ఆరోగ్య కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రిలో ప్రతి నెలా తప్పనిసరిగా అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ప్రతి వార్డుకు అవసరమైన పరికరాలు, పడకలు, వైద్య సామగ్రి, ఇతర సౌకర్యాలపై సంబంధిత విభాగాధిపతులు నివేదికలు సమర్పిస్తారని, వాటి ఆధారంగా తక్షణ చర్యలు చేపడతామని వెల్లడించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆశా కార్యకర్తల కోసం ప్రత్యేక విశ్రాంతి షెడ్ నిర్మించనున్నట్లు వెల్లడించిన ఆయన, రోగులతో వచ్చే అటెండెంట్ల కోసం కూడా అదనపు షెడ్లు ఏర్పాటు చేసి మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. ఇప్పటి వరకు సుమారు తొమ్మిది వందల మందికి ఆరోగ్య కిట్లు పంపిణీ చేశామని పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రసూతి తల్లులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, చిన్నారుల ఆసుపత్రులు, మహిళల ఆసుపత్రులతో చర్చలు జరిపి ఉచిత బాహ్య వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య కార్డులు జారీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు ప్రైవేట్ వైద్యులు సహకరిస్తుండటం సంతోషకరమన్నారు. నగరంలో విద్య తర్వాత అత్యధిక ప్రాధాన్యత ఆరోగ్య రంగానికే ఇస్తున్నామని, వచ్చే ఆరు నెలల నుంచి ఏడాది కాలంలో ప్రభుత్వ ఆసుపత్రిలో గణనీయమైన మార్పులు తీసుకురావడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

ఈ ఆసుపత్రికి అధికంగా పేద కుటుంబాలకు చెందిన రోగులే వస్తారని, వారికి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆసుపత్రిలో ఉన్న చిన్న చిన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. అధికారులు, వైద్యులు సమన్వయంతో పనిచేస్తే ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల్లో మరింత నమ్మకం పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నరసింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగ అజ్మీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఇంచార్జి అధికారి డాక్టర్ శశికాంత్, కార్పొరేటర్ సల్మాన్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేయొద్దు

**చదువుల తల్లి స్థలం కోసం ఈనెల 18న జగిత్యాల లో ఎంపీ అరవింద్ ధర్మదీక్ష**

**బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ భోగ శ్రావణి**

**రాయికల్ మే 13 (అక్షర కలం)**

విద్యార్థుల భవిష్యత్తు కోసం నిజామాబాద్ ఎంపీ చేపట్టనున్న ధర్మదీక్షకు ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున మద్దతు ఇవ్వాలని జగిత్యాల బీజేపీ నియోజకవర్గ ఇంచార్జీ భోగ శ్రావణి కోరారు. జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. చదువుల తల్లి స్థలం కోసం, నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ముందుకు వచ్చి పాఠశాలలను మంజూరు చేసినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా స్థలం కేటాయించకుండా జాప్యం చేస్తోందని విమర్శించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుంటే, రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ కుట్రలతో విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేస్తోందన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయాల్సిందిగా నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ ని అడిగిన వెంటనే వారు పిల్లల భవిష్యత్తు కోసం కేంద్రీయ విద్యాలయాన్ని మంజూరు చేయించారని, కానీ స్థల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. పక్కనే ఉన్న కోరుట్ల నియోజకవర్గంలో ఇప్పటికే నవోదయ పాఠశాల ప్రారంభమై అడ్మిషన్లు కూడా కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. జగిత్యాలలో కూడా సమయానికి స్థలం కేటాయించి ఉంటే ఇప్పటికి పాఠశాల ప్రారంభమై విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక నాయకుల నిర్లక్ష్యం వల్ల రెండు సంవత్సరాలుగా విద్యార్థులు నష్టపోతున్నారని, వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని అన్నారు. విద్యాభివృద్ధిలో కూడా రాజకీయాలు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఈ నెల 15వ తేదీ లోపు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించాలని గడువు ఇచ్చామని, ఆలోపు చర్యలు తీసుకోకపోతే జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ఎదుట ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ ధర్మదీక్షకు బీజేపీ రాష్ట్ర నాయకులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, మాజీ ప్రజాప్రతినిధులు హాజరై విజయవంతం చేయనున్నారని తెలిపారు.



Printed, Published and Owned by Pittala Ramakrishna, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana) Printed at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada,Nalgonda - 508 001. (Telangana) Published at Pittala Publication, H.No. 6-1-92, Vidyanagar Colony, Boyawada, Nalgonda - 508 001.(Telangana)Editor: PITTALA RAMAKRISHNA, Cell: 9396218955